నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
గురువారం | మార్చి 07, 2024 | www.navatelangana.com

జర్మనీలో ఉద్యోగాల కోసం నేడు జాబ్ మేళా

నవతెలంగాణ-వరంగల్

జర్మనీలో ఉద్యోగాలు చేసేందుకు గురువారం ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్టు వరంగల్ జిల్లా ఉపాధి అధికారి మాధవి ఒక ప్రకటన పేర్కొన్నారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్, టామ్ కమ్, తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ, ఇజ్రాయెల్‌లో (నిర్మాణ కార్మికులు), జర్మనీలో (నర్సులు) విదేశీ ఉద్యోగ నియామకాలను సులభతరం చేయడానికి ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తోంది. ఇజ్రాయెల్ నిర్మాణ కార్మికులు షట్టరింగ్ కార్పెంటర్లు, సిరామిక్ టైలింగ్, ప్లాస్టరింగ్, ఐరన్ బెండింగ్గా పని చేయడానికి పెద్ద డిమాండ్ ఉంది. ఈ ఉద్యోగాలకు నెలకు ఐఎన్ ఆర్ 1.20 లక్షలు-ఐఎన్ ఆర్1.38 లక్షలు ఆకర్షణీయమైన జీతం ప్యాకేజీతో వస్తాయి. పైన పేర్కొన్న ఉద్యోగ పాత్రల కోసం దరఖాస్తు చేయడానికి అభ్యర్థులు తప్పనిసరిగా కనీసం ఎస్ఎస్‌సీ ఉత్తీర్ణత, కనీసం 3ఏండ్ల అనుభవం, వయస్సు 21-45 ఏండ్ల మధ్య ఉండాలి. జర్మనీలో నర్సింగ్ ఉద్యోగ అవకాశాల కోసం 1-3సంవత్సరాల అనుభవం వుండి 21-38 ఏండ్ల వయస్సు గల బీఎస్‌సీ నర్సింగ్,జీఎన్ ఎం హెూల్డర్లు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన అభ్యర్థులు భారతదేశంలో బీ1 స్థాయి వరకు జర్మన్‌ను అభ్యసించే అవకాశం ఉంటుంది. జర్మన్ యజమానితో విజయవంతమైన నియామకం తర్వాత, వారు రిజిస్టర్డ్ నర్సుగా గుర్తింపు పొందే వరకు జర్మనీలోని ఆసుపత్రులు, కేర్ హెూమ్లలో నర్సింగ్ అసిస్టెంట్లుగా పని చేస్తారు. విజయవంతంగా స్థానం పొందిన అభ్యర్థులు నెలకు 2.0 నుంచి 2.5 లక్షలు పొందుతారు. ఈ నేపథ్యంలో, పైన పేర్కొన్న ఉద్యోగ పాత్రల కోసం అభ్యర్థుల వివరాలను నమోదు చేసుకోవడం కొరకు టామ్ కమ్ నేడు జిల్లా ఉపాధి కార్యాలయం, వరంగల్ ప్రభుత్వ ఐటీఐ (బాలుర) క్యాంపస్ ములుగు రోడ్ వరంగల్లో ఎనోల్మెంట్ డ్రైవ్ ను నిర్వహిస్తోందని మరిన్ని వివరాల కోసం, దయచేసి www.tom com.telangana.gov.ఇని సందర్శించాలనీ మరిన్ని వివరాల కోసం 9985483931, 8247 838789, 789356 64933 సంప్రదిం చాలని ఒక ప్రకటనలో తెలిపారు.

ఆడిటోరియంపై ఆడియాశలు..!

- నిధుల లేమీతో నిలిచిన నిర్మాణ పనులు
- రూ.5 కోట్లతో ప్రారంభమై..
- రూ.6 కోట్లకు పెరిగిన నిర్మాణ వ్యయం..
- సీలింగ్‌లో పందికొక్కుల స్వైర విహారం..
- సీట్లు అమర్చకుండా నిలుపుదల
- సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇస్తేనే పనులు పూర్తి..
- ప్రారంభం కోసం పౌరుల ఎదురు చూపు..!



నవతెలంగాణ-నర్సంపేట

పట్టణంలోని ద్వారాకపేట రోడ్డులో నిర్మిస్తున్న పాకాల ఆడిటోరియం పూర్తి దశకు చేరుకొని నిలిచి పోవడంతో ఆడిటోరియంపై పెట్టుకున్న పట్టణవాసుల ఆశలు ఆడియాశలుగా మారాయి. ఏసీ ఆడిటోరియం అందుబాట్లోకి వచ్చి అనేక అధికారిక, అనధికారిక వేడుకలకు వేదికగా నిలుస్తుందని ఆశించిన పట్టణ ప్రజలకు నిరాశను మిగిల్చింది.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి టీయుఎఫ్ఐడీసీ కింద రూ.5 కోట్లతో ఏసీ ఆడిటోరియం మంజూరు చేయించారు. 2019 జూలై 10న నిర్మాణ పనులకు అప్పటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శంకుస్థాపన చేశారు. అన్ని అనుకూలిస్తే యేడాదిన్నరలో నిర్మాణ పనులు పూర్తి కావాల్సి ఉంది. అత్యధునికంగా ఆడిటోరియం నిర్మాణ పనులు చేపట్టారు. నిర్మాణ పనులు పూర్తి కాగా లోపలి భాగంలో సీలింగ్, ఫోరింగ్ పనులు తుది దశకు చేరాయి. ఏసీ పరికరాలు అమర్చారు. దాదాపు 90శాతం పనులు పూర్తి చేసినట్లేనని చెప్పొచ్చు. నిధులు సరిపోవడం లేదని ఆడిటోరియానికి రూ.మరో కోటి నిధులను అదనంగా కేటాయించారు. ఉన్నట్టుండి కాంట్రాక్టర్ ఎన్నికలకు అర్నేళ్ల ముందే పనులను అర్ధాంతరంగా నిలుపుదల చేశాడు. పనులను వేగవంతం చేయడంలో ఇంజనీరింగ్ అధికారులు పట్టించుకున్న పాపానపోలేదనే తెలుస్తుంది. నిలిచిపోయిన పనుల వల్ల సీలింగ్‌లోకి ఎలుకలు దూరి విధ్వసం చేస్తున్నాయి. ఇక ఇరువైపులా స్లాబ్ ఫ్లోరింగ్ పెచ్చులూడుతుంది. నాణ్యతా ప్రమాణాలు పాటించనందునే ఆడిటోరియం ప్రారంభం కాకముందే శిథిలమైపోతుండడం పలువురి విస్మయానికి గురిచేస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిధులను విడుదల చేసి ఆడిటోరియాన్ని ప్రజలకు అందుబాట్లోకి తీసుకరావాలని సర్వత్రా డిమాండ్ చేస్తున్నారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం...సర్కార్ ఖజానాలో నిధుల లేమీ

పాకాల ఆడిటోరియం నిర్మాణ పనులు పూర్తి దశలో నిలిచిపోయాయి.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం..సర్కార్ ఖజానాలో నిధుల లేమీ యేడాదిన్నరలో పూర్తి చేయాల్సిన పనులు ఐదేండ్లగా సాగుతూ వచ్చాయి. ఆడిటోరియంలో పూర్తి అయిన సీలింగ్‌లో ఎలుకలు, పందు కొక్కులు దూరి స్వైర విహారం చేస్తున్నాయి. పలు చోట్ల సీలింగ్ ఊడి ధ్వంసమైపోయింది. ఫ్లోరింగ్ పెచ్చులు ఊడిపోయి నాణ్యతాలోపం వెలుగు చూస్తుంది. ఏసీ ఆడిటోరియం అందు బాట్లోకి వచ్చి అనేక అధికారిక, అనధికారిక వేడుకలకు వేదికగా నిలుస్తుందని ఆశించిన పట్టణ ప్రజలకు నిరాశను మిగిల్చింది. తాజా ఎమ్మెల్యే స్పందించి ఆడిటోరియానికి కావాల్సిన నిధులు మంజూరు చేస్తే మిగతా పనులు పూర్తి అయ్యే అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఫలితంగా పాకాల ఆడిటోరియం అనేక కార్యక్రమాలకు వేదికగా నిలుస్తుందని ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు.

రూ.5 కోట్లతో ప్రారంభమై..రూ.6 కోట్లకు పెరిగిన నిర్మాణ వ్యయం..

బీఆర్ఎస్ ప్రభుత్వంలో కరోనా సంక్షోభ కాలం..సర్కార్ ఖజానా లేమీ కారణంగా అభివృద్ధి పనుల్లో స్తబ్దత నెలకొన్నది. వందల కోట్ల విలువజేసే పనులు మంజూరైనా నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌లకు బిల్లులు సకాలంలో చెల్లించని కారణంగా ఎక్కడికక్కడా వివిధ దశలలో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. శాసనసభ ఎన్నికల్లో అనూహ్యంగా మారిన ప్రభుత్వంతో కాంట్రాక్టర్‌లు నిర్మాణ దశలో నిలుపుదల చేసి చేతిలెత్తేశారు. పనులు పూర్తి చేస్తే బిల్లులు వస్తాయో రావోననే భయం వారిని వెనకడుగు వేయించింది. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఆడిటోరియం నిర్మాణ పనులను పూర్తి చేయించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

ఆపరేషన్ 'ఈస్ట్' సక్సెస్...



- తూర్పులో కనుమరుగుకానున్న బీఆర్ఎస్ !
- ఫలించిన కొండా దంపతుల వ్యూహం
- వ్యూహ రచనలో తమకు సాటి ఎవరూ లేరని నిరూపించుకున్న కొండా దంపతులు
- కాంగ్రెస్‌లో చేరిన 11మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు,
- నలుగురు మాజీ కార్పొరేటర్లు, 12 డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రేటర్ వరంగల్‌పై మంత్రి కొండా సురేఖ, మురళీధర్ రావు దంపతులు పూర్తిస్థాయి పట్టు సాధించారు. కొంతకాలంగా కొండా దంపతులు అమలు చేస్తున్న ఆపరేషన్ 'ఈస్ట్' వ్యూహానికి గాంధీ భవన్ చేరికలు మంచి ముగింపునిచ్చాయి. తూర్పు నియోజకవర్గంలో మంత్రి కొండా దంపతులు పూర్తి పట్టుసాధించాలనే లక్ష్యంతో 'ఈస్ట్' ఆపరేషన్ మొదలు పెట్టి నియోజవర్గంలోనే బీఆర్ఎస్ పార్టీని లేకుండా చేసేందుకు పట్టుబట్టారు. తాజాగా బుధవారం గాంధీభవన్‌లో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ సమక్షంలో గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్‌కు చెందిన 11మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నలుగురు మాజీ కార్పొరేటర్లు, 12డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షులు, ఇతర నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో 21 డివిజన్ కార్పొరేటర్ ఎండీ ఫుర్కాన్, 38వ డివిజన్ కార్పొరేటర్ బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత, 18వ డివిజన్ కార్పొరేటర్ వస్కుల బాబు, 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని భాస్కర్, 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమార్, 24వ డివిజన్ కార్పొరేటర్ ఆకుతోట తేజస్విని శిరీష్, 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్, 33వ డివిజన్ కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్, 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మస్వామిగౌడ్, 13వ డివిజన్ కార్పొరేటర్ సురేష్‌జోషి, మాజీ కార్పొరేటర్లు బైరబోయిన దామోదర్, జారతి రమేష్, నాగపూరి కల్పన సంజయ్, మేడిది రజిత మధు, బీఆర్ఎస్ పార్టీ 12డివిజన్ల అధ్యక్షులు, గౌడ సొసైటీ ఛైర్మన్ మంద శ్యామ్, సీనియర్ నాయకులు తోట హరీష్, ఐనవోలు ఎంపీటీసీ శంకర్‌రెడ్డి, హసన్‌పర్తి ఎంపీపీ సునీతారాజు తదితరులున్నారు. రాబోయే రోజుల్లో మరికొందరు కార్పొరేటర్లు, ఇతర నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సమాయాత్తం అవుతున్నట్లు తెలుస్తున్నది. ఈ పరిణామంతో తూర్పు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నామరూపాల్లేకుండా పోయే పరిస్థితి నెలకొంది.

ఏనుమాముల మార్కెట్‌కు మూడ్రోజులు సెలవు

నవతెలంగాణ కాశిబుగ్గ

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు రేపటినుండి మూడు రోజుల పాటు సెలవు ఉన్నట్లు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి సంగయ్య బుధవారం ఒక ప్రకటనలు తెలిపారు. శుక్రవారం (రేపు) మహాశివరాత్రి పండగ, శనివారం మహాశివరాత్రి మరసటి రోజు జాగరణ, ఆదివారం వారాంతపు సెలవు మొత్తం మూడ్రోజుల పాటు మార్కెట్ యార్డు బంద్ ఉంటుందని ఆయన తెలిపారు. సెలవు దినాల్లో రైతులు తమ పంట ఉత్పత్తులను మార్కెట్ యార్డుకు తీసుకురావొద్దని సూచించారు. సోమవారం నుండి మార్కెట్ యార్డులో క్రయవిక్రయాలు పున ప్రారంభమవుతాయని సంగయ్య తెలిపారు.



సమాన హక్కుల కోసం ఉద్యమించాలి

మహిళా దినోత్సవ ర్యాలీ, సదస్సు జయప్రదం చేయాలి

ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి రత్నమాల

నవతెలంగాణ-వరంగల్

మహిళలకు పురుషులతో పాటు సమాన పనికి సమాన హక్కులు కల్పించేందుకు మహిళలు ఐక్యంగా ఉద్యమించాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల పిలుపునిచ్చారు. బుధవాంర అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లక్ష్మీపురం బెస్తం చెరువు వద్ద ఉదయశ్రీ అధ్యక్షతన ఏరియా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రత్నమాల మాట్లాడుతూ పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు ఇంకా కొనసాగుతున్నాయని, ప్రభుత్వ రంగ సంస్థల్లో గానీ, ప్రైవేటు సంస్థల్లో గాని ఇంటర్నల్ కమిటీలు వేసి మహిళలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రామిక మహిళలు వివిధ రంగాల్లో నడుములు విరిగేలా అనేక ఆరో గ్య సమస్యలు వచ్చిన లెక్కచేయ కుండా పనులు చేస్తుంటే పురుషులతో సమాన వేతనాలు అలాగే వారికి నిజ వేతనాలు ఇవ్వకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. పట్టణ ప్రాంతాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి ఉపాధి అవకాశాలు లేక బిల్డింగు కార్మికులుగా ఇళ్లల్లో చాకిరి,పాచి పని చేసే కార్మికుల సంఖ్య పెరుగుతుందన్నారు. శ్రమ కోర్చి చేస్తున్న మహిళల సంఖ్యను ఇటీవల కార్మిక రిజిస్టర్లలో రెండు కోట్లకు పైగా కార్మికుల జాబితాను మోడీ ప్రభుత్వం తొలగించడం దుర్మార్గమైన చర్య అని మండి పడ్డారు. ఒక వైపు కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోదీ మహిళా రక్షణ తమ ధ్యేయమంటూ బేటి బచావో బేటి పడావో అంటూ నినదిస్తున్నప్పటికీ మరో వైపు ఆడపిల్లలపై విశృంకలమైన లైంగిక హింస పెరుగుతుందన్నారు. అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. బడ్జెట్లో మహిళలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సదస్సులో వెంకటలక్ష్మి, కల్పన, ఎలీషా, ఎం దివ్య, సాజియా, భాగ్యలక్ష్మి, విజయక్క, రేణుక, సంగీత, సరిత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాళ్

పంట క్షేత్రాల్లో వ్యవసాయాధికారుల పరిశీలన

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలంలోని పంటల వ్యవసాయ క్షేత్రాలను జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాళ్ పరిశీలించారు. పంటల క్షేత్ర సందర్శనలో భాగంగా దీక్షకుంట గ్రామంలో వరి, మొక్కజొన్న పంట క్షేత్రాలను ఏడిఏ మాధవి, జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్, సారంగంతో కలిసి సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. వరి పంటలలో అక్కడక్కడ కాండం తొలిచే పురుగు,అగ్గి తెగులు, జింకు లోపం, సల్ఫైడ్ దుష్ప్రభావం, బ్యాక్టరియా ఆకు ఎండు తెగులు గమనించామన్నారు. వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు నారుమడిలో ఈ పురుగు ఆశిస్తే మొక్కలు, పిలక దశలో ఆశిస్తే మొవ్వలు చనిపోతాయని, అంకురం నుండి చిరు పొట్ట దశలో ఆశిస్తే ఈనిన తర్వాత తెల్ల కంకులు బయటికి వస్తాయన్నారు. ఆలస్యంగా ముదురు నారు నాటడం, నీటి తడి లేకపోవడం, రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండటం, సూర్యరశ్మి రోజుకు 7గంటల కంటే ఎక్కువగా ఉండటం, నత్రజని తక్కువగా వాడటం వలన కాండం బలహీనమై మగ రెక్కల పురుగులు గమనించినప్పుడు సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు పంటలో అక్కడక్కడ కత్తెర పురుగు గమనించడమని నివారణకు క్లోరంట్రానీలిప్రోల్, స్పైనటోరం మందును లీటరు నీటి కలిపి ఆకుల సుడుల లోపల తడిచేలా పిచికారి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి రంజిత్ కుమార్, దీక్షకుంట, రైతులు పాల్గొన్నారు.

సహకార వ్యవస్థతో రైతల ఆర్థికాభివృద్ధి

స్వామినాథన్ కమిషన్ సిఫారసును అమలు చేయాలి

-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి



నవతెలంగాణ-సంగెం

రైతుల ఆర్థిక అభివద్ధికి సహకార వ్యవస్థ దోహదపడుతుందని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేసి వ్యవసాయ రంగ అభివద్ధికి కషి చేయాల్సిన అవసరం ఉందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని తీగరాజుపల్లి గ్రామ పరిధిలోని సొమ్లతండాలో రూ.18.50 లక్షలతో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సౌజన్యంతో నిర్మించిన కాపుల కనపర్తి ఎఫ్ ఏసీఎస్ గోదామును ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు అన్నదాతలకు అండగా నిలుస్తాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. రైతాంగం సంతోషంగా ఉన్నప్పుడే రాష్ట్రము సుభిక్షంగా ఉంటుందని అన్నారు. రైతుల ఆర్థిక అభివద్ధికి సహకార వ్యవస్థ దోహదపడుతుందని కానీ, 90శాతం సహకార సంఘాలు ఆర్థిక ఇబ్బందులతో నిర్వీర్యం అయ్యాయని, వాటి పునర్నిర్మానానికి చేయూత నందించి వ్యవసాయ రంగ అభివద్ధికి కషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో స్వామినాథన్ కమిషన్ నియ మించడం జరిగిందని, తర్వాత వచ్చిన ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. ప్రజల ఆశీర్వాదంతో గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కషి చేస్తుందని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కూడా కాంగ్రెస్ గెలిచి కేంద్రంలో అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాబోయే రోజులలో రైతాంగ సంక్షేమానికి తాను కట్టుబడి ఉన్నానని రైతుల పంటలను నిలువ చేసుకునేందుకు అవసరమైన మేర గోదాముల నిర్మాణానికి కషి చేస్తానని ప్రతి గ్రామంలో ఒక రైతు పొదుపు సంఘం ఏర్పాటు చేసి వారి ఆర్థిక అభివద్ధికి కషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాపుల కనపర్తి సొసైటీ ఛైర్మన్ దొమ్మటి సంపత్‌గౌడ్, ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, స్థానిక ఎంపీటీసీ రంగరాజు నరసింహస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి, తహశీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో రవీందర్, సొసైటీ డైరెక్టర్లు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అదనపు జిల్లా కోర్టును ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేటలో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్ యాదవ్ కోరారు. నర్సంపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాదులు అంబటి శ్రీనివాస్, దాసి రమేష్, కొడిదేల సంజయ్ కుమార్, బార్ అసోసియేషన్ కార్యదర్శి పుట్టపాక రవి, బండి శివ తదితరులు హై కోర్టు కు వెళ్లారు. వరంగల్ జిల్లా పోర్ట్ పోలియో న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. అదనపు కోర్టు ఏర్పాటు ప్రక్రియ వేగవంతం చేయడానికి న్యాయమూర్తి హామీ ఇచ్చినట్లు న్యాయవాదులు తెలిపారు.



ధరణి ఫైళ్లను సమర్థవంతంగా నిర్వహించండి



వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

ధరణి ఫైళ్లను సమర్థవంతంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్ జిల్లా పరిధిలోని వర్ధన్నపేట తహశీల్ కార్యాలయంలో ధరణి ఫైళ్ల పరిష్కరం కోసం కొనసాగుతున్న ప్రత్యేక డ్రైవ్‌ను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంత నిర్వహణకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకొని వాటి పరిష్కారం కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.కొన్ని సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న ధరణి ఫైళ్లను ఈ నెల 9వ తేదీ లోగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ప్రస్తుతం ధరణి పోర్టల్‌లో ఉన్న 35రకాల మాడ్యూల్స్‌లో తహసిల్దార్, వివిధ స్థాయిల్లో వర్గీకరణ చేసి పరిష్కరించాల్సి ఉంటుందని తెలిపిన కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న ఫైళ్ల పరిష్కారానికి సంబంధించిన కొనసాగుతున్న ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కొనసాగుతున్న నిర్వహణ తీరుపై వివరణ కోరుతూ ఫైళ్ల పరిష్కారానికి మండలంలో ఎన్ని బందాలు ఏర్పాటు చేసిన బందాలు, ఇప్పటి వరకు పరిష్కరించిన ఫైళ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రతి రైతుకు సంబంధించిన భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత రికార్డ్‌ను తనిఖీ చేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు. వే ఒక్క రైతు దరఖాస్తు తిరస్కరణకు గురికాకుండా ఖచ్చితంగా పరిష్కరించబడాలని కలెక్టర్ అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ్, నాయబ్ తహసీల్దార్ హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధిగా నిమ్మని శేఖర్‌రావు

నవతెలంగాణ-వరంగల్ డెస్క్

వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ప్రముఖ అడ్వకేట్ నిమ్మని శేఖర్‌రావును బుధవారం ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు నియమించారు. ఈ సందర్భంగా శేఖర్‌రావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియోజకవర్గ అధికార ప్రతినిధిగా నియ మించినందుకు ఎమ్మెల్యే నాగరాజుకు, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలను కలుపుకుని పార్టీ పటిష్టతకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.



మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి : డీడబ్ల్యూఓ మధురిమ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఆధునిక ప్రపంచంలో కాలంతో పోటీ పడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా సంక్షేమ అధికారి మధురిమ అన్నారు. బుధవారం హనుమకొండలోని అనంత భవన్‌లో సిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ పరికి సుధాకర్ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బాల కార్మిక నిర్మూలనలో ప్రతి కనబరిచిన బాల రక్షక్ సిబ్బంది 25 మంది మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారి మధురిమ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం మాట్లాడుతూ నేటి ప్రపంచంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. మహిళలపై ఎలాంటి వివక్ష లేని సమాజాన్ని సష్టించేందుకు అందరూ సహకరించాలని అన్నారు. సిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు.

ఈ కార్యక్రమంలో లా కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ పద్మ సీడబ్ల్యుసి మెంబెర్ హైమావతి,వరంగల్ సిడబ్ల్యుసి చైర్పర్సన్ వసుధ, బాల సదన్ సూపర్డెంట్ కళ్యాణి, వన్ స్టాప్ సఖి సెంటర్ అడ్మిన్ శైలజ, భాగ్య, మాధవి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి తావులేకుండా సేవకుడిలా పనిచేస్తా : జీఎస్‌ఆర్

- ఎన్నికల హామీల్లో నాలుగు గ్యారెంటీ పథకాల అమలు
- వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు



నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన 90రోజుల పాలనలో ఎలాంటి అవినీతికి తావులేకుండా పాలకుడిలాకాకుండా సేవకుడిలా పనిచేశానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని కొప్పుల, వసంతపూర్, గంగిరేణిగూడెం, సూర్యనాయక్‌తండా, సాదోనిపల్లి, కాట్రపల్లి, నేరేడుపల్లి, ప్రగతిసింగారం, పత్తిపాక, శాయంపేట, ఆరేపల్లి, మైలారం, జోగంపల్లి, పెద్దకోడెపాక గ్రామాల్లో ఎంజీఎన్‌ఆర్‌ఇజీఎస్ పథకం ద్వారా మంజూరైన రూ.1.50కోట్లతో నూతన సీసీరోడ్లు, పైపులైను పనులకు బుధవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. గ్రామాల్లోపార్టీ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాయంపేట మండలానికి సీడీఎఫ్ నిధులు రూ.30 లక్షలతో అతిత్వరలో అంబులెన్స్ కేటాయిస్తానని తెలిపారు. ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేస్తానన్నారు. రైతు శ్రేయస్సు కోసం రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుసదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని, పంటలకు గిట్టుబాటు ధర, రూ.2 లక్షల రుణమాఫీ, ధరణిరద్దు, కొత్తపాస్‌పుస్తకాలను అందించి రైతులందరికీ రైతుబంధు, రైతుబీమా అందజేస్తామన్నారు. వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రగతిసింగారంలో అసంపూర్తిగా నిలిచిన ఫంక్షన్ హాల్ వినియోగంలోకి తేవడానికి డిఈ ఎస్టిమేషన్ మేరకు సీడీఎఫ్ నిధులు మంజూరు చేస్తానని అన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ వైద్య సేవలు, 200యూనిట్ల ఉచిత కరెంటు, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నామని, అతిత్వరలో మిగిలిన రెండు హామీలను కూడా అమలు చేస్తామని అన్నారు. నియోజకవర్గంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని, పేదలకు పింఛన్లు, రేషన్‌కార్డులు అందజేస్తామని అన్నారు. నియోజకవర్గ సమస్యలు తన వ్యాపారంగా, ప్రజలే తన కుటుంబ సభ్యులుగా భావిస్తానని అన్నారు. మండలంలో మిగిలిన సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రగతి సింగారంలో నాయకులు గజమాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, మాజీ సర్పంచ్‌లు కందగట్ల రవి, అబ్బు ప్రకాష్‌రెడ్డి, నాయకులు రఘుపతి రెడ్డి, మోరి శ్రీనివాస్, చిందం రవి, చల్లా చక్రపాణి, పోతు కృష్ణమూర్తి, మారపల్లి రవీందర్, కుమారస్వామి, మార్కండేయ, కట్టయ్య, రాజు, రాజేందర్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గొర్ల పంపిణీకి బదులు నగదు బదిలీ అమలు చేయాలి

- జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య



నవతెలంగాణ-ఐనవోలు

గొర్రెల, మేకల పెంపకందారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేసి గొర్ల పంపిణీకి బదులు నగదు బదిలీ చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన రూ.2 లక్షల నగదు బదిలీ హామీని వెంటనే అమలు చేయాలని జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జీఎంపీఎస్ అయినవోలు మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కెఆర్.నాగరాజుకు వినతి పత్రంఅందజేశారు. అనంతరం లింగయ్య మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం 2017లో గొర్ల, కురుమలందరికి గొర్రెలు పంపిణీ చేస్తామని చెప్పి మొదటి విడత జిల్లాలో పూర్తి చేసింది. 2వ విడతలో 7,318 మందిని ఇబ్బిదారులను ఎంపిక చేసింది. ఇందులో 2213 మంది ద్వారా డీడీలు కట్టించి 1134 మందికి పంపిణీ చేసింది. మిగతా 1079 మందికి పంపిణీ చేయాల్సి వుంది.

వర్ధన్నపేట నియోజకవర్గంలో 2531 మంది లబ్ధిదారులుల్లో 335 మంది లబ్ధిదారులు రెండేళ్ల క్రితమే అప్పులుతెచ్చి డీడీలు తీయగా 209 పంపిణీచేసి మిగతా 126 మందిని వదిలేశారన్నారు. ఐనవోలు మండలం సింగారంలో 65 మందిని ఎన్నికల ముందు ఎంపిక చేశారని ఎంపిక చేసి గొల్లకురుమల అందరి ఖాతాల్లో రూ.2 లక్షలు నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. గొర్లపంపిణీలో జరిగిన అవినీతిపై విచారణ చేయాలి తప్ప పంపిణీ చేయవలసిన నగదు బదిలీని ఆపడం సరైనది కాదన్నారు. అలాగే ప్రమాదవశాత్తు మరణించిన గొర్రె, మేకలపెంపకం దారులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. గొర్రెల, మేకల మేతల కోసం 550, 1016 ఉదోల ప్రకారం ప్రభుత్వ భూములు, చెరువు శిఖాలను, తుమ్మ చెట్లను సొసైటీలకు ఇవ్వాలి. పశు సంవర్ధకశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య విగ్రహాన్న హనుమకొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని, యాదవ భవన్ జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలలో స్థలం కేటాయించి భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు.

వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం గొర్రెల పంపిణీలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని దానిపై విచారణ జరుగుతుందని అన్నారు. అయినా గొల్ల కురుమలకు గొర్రెలు నగదు బదిలీ ద్వారా గొల్ల కురుమల అకౌంట్లో రూ.2 లక్షలు సీఎం దృష్టికి తీసుకువచ్చి అమలయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్స్ కొమురెల్లి యాదవ్, బి. భరత్ కుమార్‌యాదవ్, జిల్లా సహాయ కార్యదర్శి బండి పర్వతాలు, జిల్లెల్ల కష్ణమూర్తి, టీ.కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని శివ మార్కండేయ, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయాలలో, మత్స్యగిరిస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్‌లు బాసాని సూర్య ప్రకాష్, సామల బిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 8న మహాశివరాత్రిని పురస్కరించుకొని ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, ప్రథమ రుద్రాభిషేకం, 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అర్చనలు, అష్టోత్తర పూజలు, రాత్రి 9:30 గంటలకు శివపార్వతుల కళ్యాణం, రాత్రి 12 గంటలకు లింగోద్భావపూజలు జరుగుతాయని తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారి కపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మార్త రాజ్ కుమార్, ఆరుట్ల కష్ణమాచారి పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు



నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని పెంచిక లపేటలో ఏర్పాటు చేసిన గుడుంబా స్థావరాలపై ఆత్మకూరు సిఐ సంతోష్ ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 12వేల లీటర్ల గుడుంబా పానకం ధ్వంసం చేసి, 42 లీటర్ల గుడుంబాను సీజ్ చేసినట్లు తెలిపారు. అనంతరం నందిగామ గ్రామానికి చెందిన ఇస్లావత్ సుశాంత్, ఇస్లావత్ కల్పనాలను నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. మండలపరిధిలో ఎవరైనా గుడుంబా తయారు చేసినా, విక్రయించినా కఠినచర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

నవతెలంగాణ-శాయంపేట

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే ఆ కుటుంబం ఆర్థికంగా ఎదుగుతుందని పరకాల సీడీపీవో భాగ్యలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ భాగ్యలక్ష్మి పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు సన్మానం చేశారు. ఇటీవల అంగన్వాడి కార్యకర్తలకు నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. బెస్ట్ టీచర్స్ అవార్డ్స్ ను అందజేశారు. అనంతరం అంగన్వాడి టీచర్లు సిడిపిఓ భాగ్యలక్ష్మి, సూపర్వైజర్లు సునీత రెడ్డి, మంజులను చేనేత వస్త్రాలతో సత్కరించారు.

సమాజంలో మాతృత్వానికి మించిన దైవం లేదు

- పరకాల సబ్ రిజిస్ట్రార్ సునీత



నవతెలంగాణ-పరకాల

సమాజంలో మాతృత్వానికి మించిన దైవం లేదని సబ్ రిజిస్ట్రార్ సునీత అన్నారు. బుధవారం పట్టణంలోని హుజురాబాద్ రోడ్ లోఉన్న బాలాజీ ప్రైవేట్ పాఠశాలలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోసఫ్ అధ్యక్షతన ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఏర్పాటు చేయగా సబ్ రిజిస్ట్రార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజు రోజుకి అంతరించిపోతున్న నైతిక విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనఅందరిపై ఉందన్నారు. అందుకు నిదర్శనం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలే అని చెప్పవచ్చు. సష్టిలో అమ్మ అని అనిపించుకునే గౌరవం ఒక మాతత్వానికి తప్ప దేనికి లేదన్నారు. ప్రతి ఒక్కరూ మాతత్వాన్ని దైవంతో పూజించబడినప్పుడే సమాజం బాగుపడుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల పాల్గొన్న విద్యార్థుల తల్లులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా జంగిలి నాగరాజు

నవతెలంగాణ-దామెర

దామెర మండల బీజేపీ అధ్యక్షుడిగా జంగిలి నాగరాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, పరకాల ఇన్చార్జి డాక్టర్ కాళీ ప్రసాద్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెసర విజయచందర్ రెడ్డి, గురజాల శ్రీరామ్ రెడ్డికి కతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో బిజెపిని బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు.

ఎల్‌ఆర్‌ఎస్ రద్దు చేయాలని బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ధర్నా



నవతెలంగాణ-హన్మకొండ

గత ఎన్నికల్లో అబద్దాలతో అడ్డగోలు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని నాడు ఎల్‌ఆర్‌ఎస్ ఫ్రీ అన్నారని ఇప్పుడు కోట్ల రూపాయల ఫీజులు దండుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ప్రభుత్వ మాజీ చీఫ్‌విప్, జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎల్‌ఆర్‌ఎస్ ఉత్తర్వులకు వ్యతి రేకంగా బీఆర్‌ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం హనుమకొండ బాలసముద్రం ఏకశిల పార్క్ ఎదురుగా వినయ భాస్కర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా దాస్యం మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలతో అమలుకాని హామీలతో అధికారంలోకి వచ్చిందని గత ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ ప్రకటిస్తే ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ ప్రజలు ఎల్‌ఆర్‌ఎస్ ఎవరూ కట్టవద్దని మేము అధికారంలోకి వస్తే ఫ్రీగా ప్లాట్లను క్రమబద్ధీకరిస్తామని మోసపూరిత హామీలు ఇచ్చి ఇప్పుడు అధికారంలోకి రాగానే దాదాపు రూ.20 వేల కోట్లు దండుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించిందని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న లేకపోయినా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలుచేసే వరకు కొట్లాడుతామన్నారు. బాలసముద్రంలో ఉన్న భారత రాష్ట్ర సమితి పార్టీ ఆఫీస్‌ను చట్టబద్ధంగా నిర్మించామని దాని జోలికి ఎవరూ రావద్దని హెచ్చరించారు. నేడు కలెక్టర్లకు, మున్సిపల్ కమిషనర్లకు వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మాట్లాడుతూ పేదలపక్షాన బీఆర్‌ఎస్ ఎల్లవేళలా పోరాడుతుందని పేదలపై రూ.20 వేల కోట్ల భారం మోపేందుకే ఎల్‌ఆర్‌ఎస్ స్కీమ్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్‌లు సుందర్‌రాజ్ యాదవ్, మర్రి యాదవరెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ జనార్ధన్‌గౌడ్, సల్వాజి రవీందర్‌రావు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య హాస్పిటల్‌తో ఇందిరా ఐవీఎఫ్ అనుసంధానం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ చౌరస్తాలోని ప్రముఖ సూర్య హాస్పిటల్‌లో భారతదేశంలోని అత్యధిక హాస్పిటల్ 200 బ్రాంచీలతో250 మంది స్పెషలిస్ట్ వైద్యు లచే అత్యధిక ఫలితాలను నమోదు చేసుకున్న ఇంది రా ఐవీఎఫ్‌తో సూర్యహాస్పిటల్‌తో అనుసంధాన మైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కాళీ ప్రసాదరావు, జిల్లా అధ్యక్షులు డాక్టర్ అన్వర్, డాక్టర్ శేషు మాధవ్, డాక్టర్ ప్రవీణ్, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కాళీ ప్రసాద్‌రావు, అన్వర్‌లు మాట్లాడుతూ హనుమకొండలో సూర్యహాస్పిటల్‌లో ఇందిరా ఐవీఎఫ్ హాస్పిటల్ (ఫెర్టిలిటీ సెంటర్) అనుసంధానం కావడం పట్ల హర్షం వ్యక్తం చేసి ఇద్దరిని అభినందించారు. అవకాశాన్ని పిల్లలు లేని దంపతులు ఈ హాస్పిటల్ సేవలను వినియోగించుకోవాలని కోరారు.

డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ సంగీత ముదిరాజ్ మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా సేవలు అందజేస్తున్నామని దానికి తోడు ఇందిరా ఐవీఎఫ్‌తో అనుసంధానం కావడం వలన ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అత్యధిక ఫలితాలతో ముందుకు వెళతామని, పిల్లలు లేని దంపతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.

డాక్టర్ సృజనరెడ్డి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఇందిరా ఐవిఎఫ్‌లో పనిచేస్తున్నానని అండాలు తీయడానికి హైదరాబాద్ బ్రాంచ్‌కి పంపాల్సి వచ్చేది కానీ ఇప్పుడు అన్ని సేవలు సూర్య ఇందిరా ఐవీఎఫ్ భాగస్వామ్యంగా హనుమకొండలోని సూర్య ఇందిరా ఐవీఎఫ్ సెంటర్లో అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని ఈ అవకాశాన్ని పిల్లలు లేని దంపతులు చదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శేషు మాధవ్, నరసింహారెడ్డి, అంజనీ దేవి, కస్తూరి ప్రమీల, సంధ్య అనిల్, శ్రీలక్ష్మి, హేమ, అరుంధతి సాయి,సంధ్యారాణి డేటన్, అనిత, రాజారం, శ్రీవాణి, రాధిక, లక్ష్మీరెడ్డి, వాస్, సురభి ముఖేష్ పాండ్యా తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి జన శిక్షణ సంస్థ కృషి : చైర్మన్ ప్రకాష్‌గౌడ్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మహిళల అభ్యున్నతికి జన శిక్షణ సంస్థాన్ అహర్నిశలు కృషి చేస్తుందని సంస్థ చైర్మన్ ప్రకాష్‌గౌడ్ అన్నారు. బుధవారం హనుమకొండ అంబేద్కర్ భవన్‌లో జనశిక్షణసంస్థ వరంగల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ పారిశ్రామిక ఉత్పత్తి ఎగ్జిబిషన్ నిర్వహించారు. డైరెక్టర్ కాజా మసీయుద్దీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చైర్మన్ ప్రకాష్ గౌడ్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. జన శిక్షణ సంస్థను 2008 ప్రారంభించి నేటి వరకు 30 వేల మంది మహిళలకు వివిధ రంగాల్లో శిక్షణఇచ్చి ఆర్థికంగా ఎదగడానికి కషి చేశామని చెప్పారు. ఆడపిల్లలను చదువుతోపాటు శక్తివంతంగా ఎదగడానికి తల్లిదండ్రులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కష్టపడి పని చేసే గుణం ఉన్నప్పుడే మహిళలు ఆర్థికంగా ఎదుగుతారని స్పష్టం చేశారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిశ్రమల శాఖ మేనేజర్లు హరి ప్రసాద్, నరసింహమూర్తిలు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి తమ సంస్థ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శిక్షణ తీసుకొని వ్యాపారరంగంలో రాణించిన మహిళలను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో జన శిక్షణ సంస్థ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రఘు, హనుమకొండ జిల్లా యూత్ కో-ఆర్డినేటర్ అన్వేష్, సంస్థ బోర్డు డైరెక్టర్లు జ్యోతి, శ్రీమతి, అనితరెడ్డి, ఆకులపల్లి మధు, తదితరులు పాల్గొన్నారు.

సింగపురం ఇందిరాకే ఎంపీ టికెట్ ఇవ్వాలి

నవతెలంగాణ-ధర్మసాగర్

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ సింగపురం ఇందిరకు వరంగల్ పార్లమెంటు టికెట్ కేటాయించాలని మండల్ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ కొత్తపల్లి బిక్షపతి అన్నారు. బుధవారం మండలంలోని కరుణాపురం గ్రామంలోనీ ఆసియ ఖండంలోనే అతి పెద్ద క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరంలో ఆయన ఆధ్వర్యంలో డాక్టర్ రెవరెండ్ పాల్సన్ రాజుచే ప్రత్యేక ఆశీస్సుల తీసుకుని ప్రార్థన చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తపల్లి బిక్షపతి, చిల్పూర్ మండలాధ్యక్షులు గడ్డం సురేష్‌లు మాట్లాడుతూ వరంగల్ పార్లమెంటు సీటు దళితురాలైన సింగపురం ఇందిరకు వరంగల్ ఎంపీ టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్‌లో ఇందిర ఓటమితో నియోజకవర్గ ప్రజలు పూర్తి నిరాశతో ఉన్నారన్నారు. ఈ క్రమంలో వరంగల్ పార్లమెంట్ టికెట్ సింగపురం ఇందిరకు ఇస్తే ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు తమ భుజాలపై వేసుకొని ఆమెను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని అధిష్టానానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వక్కల రవీందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బైరపాక దివాకర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సింగపురం దయాకర్ ,సింగపురం నాగయ్య, శ్రీను, రాజు, వెంకటయ్య, గుండె మల్లేష్, శిఖరాజు, సిక వసంతరవి, ఇల్లందుల యాదగిరి, సురేష్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.



రైతు నేస్తంతో రైతుల పురోభివృద్ధి



నవతెలంగాణ-పరకాల

రైతు నేస్తంతో రైతుల పురోభివృద్ధి జరగాలని రాష్ట్రవ్యాప్తంగా బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ రైతు వేదికలో రైతుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 110 రైతు వేదికలను ప్రారంభించి క్రమక్రమంగా ఉగాది అనంతరం మిగతా రైతు వేదికలను ప్రభుత్వం ప్రారంభిస్తుందన్నారు. ఈ రైతు నేస్తం పథకంతో రైతుల పురోభివద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, రైతుసంక్షేమ అభివృద్ధి దిశలో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంట మార్పిడి విధానం, పంట బీమా, ఫసల్ బీమా, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను ఎప్పటికప్పుడు రైతు నేస్తం ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్లోని 300 మంది రైతులు పాల్గొనగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ జిల్లా అధికారి రవీందర్ సింగ్, వ్యవసాయ మార్కెట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి



నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయ సమావేశ మందిరంలో సామాజిక అధికారత శిబిర్ అలీమ్ కో వారి సౌజన్యంతో బుధవారం వికలాంగ వయోవృద్ధులకు ఉచిత పరికరాల పంపిణీ కార్యక్రమం చేపట్టగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీఎస్ఆర్ పాల్గొని వికలాంగులకు పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వికలాంగులు పరికరాల కోసం 2019లో దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం 6 వీల్ చైర్లు, 10 వాకింగ్ స్టిక్స్, 9 వినికిడి పరికరాలు, 9 బ్యాటరీలు, 7 వాకర్స్ రాగ వికలాంగులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బాసాని చంద్ర ప్రకాష్, మాజీ సర్పంచ్ కందగట్ల రవి, ఎంపీడీవో ఫణిచంద్ర, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సునీత రెడ్డి, మంజుల పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సామాజికవేత్త సాజిద బేగం ఆధ్వర్యంలో మగువా ఫ్రాక్చర్ తయారీదారులు సంస్థ, ఎన్జీవో డాక్టర్ రజిని రుద్రమదేవి ట్రస్టు ద్వారా బుధవారం విద్యార్థినీలకు నాప్కిన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ఆడపిల్లలు స్వయం శుభ్రత పాటించాలని సూచించారు. మహిళలకు కుటీర పరిశ్రమలు ఆర్థిక స్వావలంబనకు ఎంతో దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, హెచ్‌ఎం నర్మద, ఉపాధ్యాయులు, కార్యదర్శి యాదగిరి, బిల్ కలెక్టర్ రాంబాబు, శివప్రసాద్ శివశక్తి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో సమయపాలన పాటించాలి

- డీఆర్‌డీఓ పీడీ మొగులప్ప

నవతెలంగాణ-పాలకుర్తి



ఉపాధి హామీ పనులుచేసే కూలీలు సమయ పాలన పాటించాలని డిఆర్డిఓ పిడి మొగులప్ప సూచించారు. బుధవారం మండలంలోని తొర్రూరులో ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఎండలతీవ్రత బాగా పెరిగిందని ఉదయమే ఉపాధి పనులకు వెళ్లాలని అన్నారు. నాలుగు గంటలు పనులు చేయాలని, ప్రతి ఉపాధి హామీ కూలీకి ప్రభుత్వం నిర్ణయించిన వేతనం అందుతుందన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని పనులు చేసుకోవాలని సూచించారు. పనుల వద్దకు త్రాగు నీరు తీసుకురావాలని, ఎండల్లో పనులు చేయరాదని తెలిపారు. కూలీల వివరాలను మాస్టర్లో నమోదు చేయాలని సూచించారు. కూలీలకు 100 రోజులు పని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ అంబాల మంజుల, పంచాయతీ కార్యదర్శి మహేష్, ఈసీ వెంకటేష్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

నవతెలంగాణ-పాలకుర్తి



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 8 నుండి 11 వరకు జరిగే శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ కమిషనర్‌ను ఆలయ అర్చక ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ డివిఆర్ శర్మ కోరారు.బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్‌కు ఆహ్వాన పత్రాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డివిఆర్ శర్మ మాట్లాడుతూ పాలకుర్తిలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రంశ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక చరిత్ర ఉందన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారాల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.



పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలి

- వ్యాకాసా జిల్లా సహాయ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్

నవతెలంగాణ-జఫర్‌గడ్

ఉపాధి హామీ పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో ఉపాధి హామీ కూలీల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించి పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలని కలెక్టర్ ఉపాధి కూలీల సంఖ్యను పెంచే విధంగా అధికారులను కోరినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు పనిముట్లను అందజేసి, పని ప్రదేశంలో మెడికల్ కిట్ ఉండేలా చూడాలన్నారు. ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పటిష్ట పరుస్తూ కూలీలకు పని కల్పించాలి..రోజువారి వేతనం ఎలాంటికోతలు లేకుండా 800 రూపాయలు ఇవ్వాలని, వందరోజుల పని దినాలను 200 రోజులకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కూలీలను సమీకరించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘం గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు కనుబైన నాగయ్య, చిలువేరి మల్లేష్, కూలీలు వేల్పుల చిన్న రాములు, ఎండి షబానా, చొప్పరి వెంకటమ్మ ఉప్పునూతల ఎల్లమ్మ, వేల్పుల రాములు, నక్క యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



ఓటర్ల నమోదు సవరణలు పూర్తి చేయాలి

- ఆర్డీఓ డీఎస్ వెంకన్న

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఓటర్ల నూతన నమోదు, సవరణలు త్వరితగతిన పూర్తి చేయాలని స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న ఆదేశించారు. బుధవారం డివిజన్ కేంద్రంలో తన కార్యాలయంలో రెవెన్యూ పరిధిలోని మండలాల సూపర్ వైజర్లతో ఎన్నికల అవగాహనపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఓటరు జాబితాలో పేర్లు, పోలింగ్ కేంద్రం నంబర్లు పోలింగ్ కేంద్రం, పేరు, లోకేషన్ ఇతరత్రా వివరాలపై పూర్తి అవగాహనతో ఉండాలన్నారు. మరణించినా, గ్రామంలో శాశ్వతంగా లేని వారి ఓటర్ల జాబితా తయారు చేయాలన్నారు. ఫామ్ 6,7 కొత్త ఓటర్ల నమోదు, సవరణలపై యుద్ధప్రాతిపదికన చేయాలని, పోలింగ్ కేంద్రాలలో మౌళిక సదుపాయాలు, రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో విధులను సక్రమంగా నిర్వహించాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవీందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలో కొనయిచలం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉన్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై రవి తెలిపారు. బుధవారం కొనయిచలం గ్రామానికి చెందిన ఉప్పలయ్య ఇంటి ఆవరణలో పక్క సమాచారం మేరకు ఏడు క్వింటాల్ రేషన్‌బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఉప్పలయ్య పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

ప్రజాపాలన దరఖాస్తులకు కౌంటర్ ఏర్పాటు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

ప్రజాపాలన దరఖాస్తు చేయని వారు మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని ఎంపీడీవో ఆవులరాములు తెలిపారు.2 00 యూనిట్ల ఉచిత సబ్సిడీ, గ్యాస్ సిలిండర్ రాయితీ అందని వారు పూర్తి వివరాలతో మండల కార్యాలయంలో దరఖాస్తు చేయవచ్చునని తెలిపారు. లబ్ధిదారులు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి తగు నిర్ణయం తీసుకొని అమలు పరుస్తామని అన్నారు.



వైస్ ఎంపీపీ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని తాటికొండ గ్రామంలో ఇటీవలికాలంలో మరణించిన పండుగ కొమురయ్య, మారపాక వెంకటయ్య, గునిగంటి రాజు, రొయ్యల గట్టయ్య కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 5వేల చొప్పున రూ. 30వేల రూపాయలను మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడు చల్లా సుధీర్ రెడ్డి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ వినయ్ కుమార్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



స్టేషన్‌ఘనపూర్ పోలీసుస్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా బొల్లం వినయ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ హరిక్రిష్ణ మడికొండ పోలీసు స్టేషన్‌కు బదిలీపై వెళ్ళారు.

నారీ శక్తి వందన్ అభినందన్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నారీ శక్తి వందన్ అభినందన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన పీఎం వీడియో ఎగ్జిబిషన్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల సంపత్ రెడ్డి, కన్వీనర్ బూర్ల విష్ణు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పార్లమెంట్ కన్వీనర్ ఇనుగాల యుగేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగంలోని ఈ నూట ఇరవై ఎనిమిదవ సవరణను ప్రస్తావిస్తూ, విధాన రూపకల్పనలో మహిళల ప్రమేయాన్ని పెంచడం ద్వారా భారత ప్రజాస్వామ్య వ్యవస్థ యొక్క పటిష్ఠతను పెంపొందించే చర్యగా నారీ శక్తి వందన్ అభినందన్ ఉద్దేశమన్నారు.

ఈ కార్యక్రమంలో చిల్పూర్ మండలాధ్యక్షులు గంటే ఉపేందర్, జాఫర్ ఘడ్ మండలాధ్యక్షుడు నరేష్ గౌడ్, బుర్ర తిరుపతి, సాకి సంపత్, గోనెల రాజు, రడపాక ప్రదీప్, తాళ్ళపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ ఆర్థిక బలోపేతానికి రైతు నేస్తం : కలెక్టర్

జనగామ-జనగామ కలెక్టరేట్

రైతు వేదికల ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు నేరుగా అందించాలన్న గొప్ప ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నుండి ప్రారంభించగా బుధవారం స్టేషన్‌ఘన్పూర్ మండలం చాగల్లు గ్రామంలోని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అధికారులు, రైతులతో కలిసి పాల్గొన్నారు. సమగ్ర వ్యవసాయ విధానంపై వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో ముందస్తుగా నియోజక వర్గానికి ఒకటి చొప్పున 110 కేంద్రాలలో రైతునేస్తంను ప్రారంభించినట్లు మొత్తంగా 2601 కేంద్రాలలో విస్తరింప జేయనున్నట్లు సీఎం తెలిపారు. రైతుల ఆర్థిక బలోపేతానికి రైతు నేస్తంతో మరింత దగ్గరవుతూ విత్తనాలు, ఎరువులు, మార్కెట్ విధానంపై అవగాహన, పంటల మార్పిడి, తక్కువ నీటితో ఎక్కువ లాభాలు గడించే విధంగా 110 కేంద్రాలలో ప్రయోగాత్మకంగా ప్రారంభించామన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ సేద్యంలో ఎట్టి పరిస్థితుల్లోను నష్టపోకుండా చర్యలు తీసుకునేందుకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సాగు, త్రాగునీటి కొరత రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలను విస్తృత పరుస్తామని చెప్పారు.ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండి రైతులు తాము వినూత్న పద్ధతుల్లో ఆదర్శ రైతులుగా వ్యవసాయ సాగు చేపట్టి సాధిస్తున్న విజయాలను, అనుభవాలను తోటి రైతులతో పంచుకున్నారు. అధికారులు, శాస్త్రవేత్తల సాంకేతిక సలహాలు పాటించడం వలననే పంట మార్పిడి, స్థిరాదాయ పంటలు చేపట్టడం, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలతో రాణిస్తూ అధిక దిగుబడితో పాటు అధిక ఆదాయం పొందుతూ సాధికారత దిశగా కొనసాగుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకన్న, వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



స్టేషన్‌ఘనపూర్ : జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ అధికారులతో కలిసి పాల్గొన్నారు. రైతు నేస్తం పేరుతో ప్రతి మంగళవారం, శుక్రవారం జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి నేరుగా రైతులకు సలహాలు సూచనలు ముఖాముఖి శిక్షణలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో రైతు చెల్లించాల్సిన ప్రీమియం చెల్లింపు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి కార్యదర్శి జన్ను భాస్కర్, మండల వ్యవసాయ అధికారి చంద్రన్ కుమార్, మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- పరిశుభ్రతపై దృష్టి పెట్టాలి - జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష

నవతెలంగాణ-పాలకుర్తి

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈనెల 8 నుండి 11 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలను అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష సూచించారు. బుధవారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరిశుభ్రతను పాటించేందుకు అవసరమైన పంచాయితీ సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భక్తులరద్దీ అధికంగా ఉంటుందని, ప్రజలకు త్రాగునీరు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసే విధంగా దృష్టి పెట్టాలని తెలిపారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని సూచించారు. స్వామివారి కళ్యాణం సందర్భంగా ఏర్పాట్లు చేయాలన్నారు. క్యూలైన్లో ఉండే భక్తులకు వాలంటీర్లను ఏర్పాటు చేసి త్రాగునీరు అందించాలన్నారు. అనంతరం స్నాన ఘట్టాలను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించాలన్నారు. అంతకు ముందు ఆలయ ఈవో, అర్చకులు కలెక్టర్‌ను ఘనంగా స్వాగతం పలికారు.ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చన నిర్వహించారు. ఈవో లక్ష్మి ప్రసన్నతో కలిసి అర్చకులు ఆలయ సిబ్బంది కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ వెంకటప్రసాద్,ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్నతహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, ఎంపీడీవో రాములు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ సంధ్య, ఏఈ నాగుల ప్రశాంతి, ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆర్టీసీ సీఐ హుస్సేన్, ఆర్టీసీ సిబ్బంది బానోతు రవి తదితరులు పాల్గొన్నారు.



ఆలయ ఉత్సవ కమిటీ నియమాకం

శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ 14 మంది సభ్యులతో ఉత్సవ కమిటీని నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఆలయ ఉత్స కమిటీ డైరెక్టర్లుగా తిరుమలనందభాషునేని కృష్ణమాచార్యులు, పెండ్లి మహేందర్ రెడ్డి, బోవనగిరి సాగర్, మాదాసు హరీష్, పన్నీరు వెంకన్న, కోడూరు మురళీధర్ రెడ్డి, ఐత రాజు, గోపరాజు నాగేశ్వరరావు, పల్ల నరసింహారెడ్డి, తంగళ్ళపల్లి సోమ నరసయ్య, తన్నీరు వేణు, ధారావత్ బుజ్జి, ఇనుముల నాగరాజు, ఆలయ అర్చకులు దేవగిరి అనిల్ లను నియమిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులను జారీచేసింది. ఉత్సాహ కమిటీ చైర్మన్‌గా కృష్ణమాచార్యులకు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు సమాచారం. ఆలయ ప్రధాన అర్చకులు, కమిటీలు డైరెక్టర్‌లను నియమించాల్సి ఉండగా, ప్రధాన అర్చకుడికి బదులు మరో అర్చకున్ని నియమించడం పట్ల అర్చకులు నిరాశ నిస్పృహలకు గురయ్యారని తెలిసింది.



వేసవిలో త్రాగునీటి ఎద్దడిపై చర్యలు

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, వేసవిలో త్రాగునీటి ఎద్దడిపై చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. బుధవారం మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ భాష మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనిసూచించారు. ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకోని లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకొని లబ్ధి పొందాలన్నారు. పట్టణ గ్రామ ఆవాస ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. త్రాగునీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో అవసరమైతే బోరు బావులను అద్దెకు తీసుకొని ప్రజలందరికీ త్రాగునీరు అందించాలన్నారు. త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని సూచించారు. హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలన్నింటినీ సంరక్షించుకోవాలని సూచించారు. వేసవిలో మొక్కలు ఎండిపోకుండా పంచాయతీ ట్రాక్టర్ల ద్వారా మొక్కలకు నీరు అందించాలన్నారు. మొక్కలను కాపాడాల్సిన బాధ్యత గ్రామపంచాయతీలదేనని స్పష్టం చేశారు. నర్సరీల్లో మొక్కలను కాపాడేందుకు ఎప్పటికప్పుడు నీరు అందించాలన్నారు. నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, ఎంపీడీవో రాములు, ఏపీవో అంబాల మంజుల తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని జిల్లా పరిషత్ సీఈవో కన్న అనిల్ కుమార్, డిఆర్‌డిఓ పిడి మొగులప్ప సందర్శించి పరిశీలించారు. ప్రజాపాలనలో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని ఎంపీడీవో రాములు సూచించారు.

సొసైటీల పటిష్ఠానికి చర్యలు : డీసీవో

నవతెలంగాణ-పాలకుర్తి



సహకార సొసైటీల పటిష్ఠానికి చర్యలు చేపడుతున్నామని డిసిఓ వై.రాజేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని ఎల్లారాయణి తొర్రూరు సొసైటీని సందర్శించి రికార్డులను, ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 14 సొసైటీలు ఉన్నాయని తెలిపారు. రైతులతో పాటు ప్రజలకు సేవలు అందించేందుకు కామన్ సర్వీస్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలతో పాటు ప్రజలకు మరిన్నిసేవలు అందుబాటులో ఉంటాయని, సొసైటీలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. జిల్లాలో ఆరు సొసైటీలకు కామన్ సర్వీస్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రజల అవసరాల కోసం జనరిక్ మెడికల్ షాపులను సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సొసైటీ ద్వారా నిర్వహించే లావాదేవీలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ తొర్రూర్ సొసైటీకి మూడు కోట్లు రుణమాఫీ అందిందని, రుణమాఫీ పొందిన రైతులతో పాటు కొత్త రుణాలు రెండు కోట్ల 50 లక్షలు అందించడం అభినందనీయమన్నారు. అనంతరం సీఈఓ రాజేందర్ రెడ్డిని సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి సీఈవో మాసంపల్లి రణధీర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిఓ ఆఫీస్ జూనియర్ ఇన్స్పెక్టర్ సంతోష్, తొర్రూరు సొసైటీ ఆపరేటర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

గీతా కార్మికుడికి గాయాలు

నవతెలంగాణ-పాలకుర్తి

తాటిచెట్టుపై నుండి పడి గీతా కార్మికుడికి గాయాలైన సంఘటన బుధవారం మండలంలోని వల్మీడీలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గీత వృత్తిలో భాగంగా కూటికంటి సతీష్ గౌడ్ తాటి చెట్టు ఎక్కి కళ్ళు తీస్తుండగా కాలుజారి కింద పడటంతో తీవ్రంగా గాయాలయ్యాయన్నారు. గాయాలైన గీతా కార్మికుడు సతీష్‌ను మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం ఆసుపత్రికి తరలించారని తెలిపారు. ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడిన గీతా కార్మికుడు సతీష్‌ను గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు పరామర్శించారు. గీత కార్మికునికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గీత వృత్తి గీత కార్మికులకు ప్రమాదకరంగా మారిందని, ప్రతి గీత కార్మికుడికి ప్రభుత్వం సేఫ్టీ మూకులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి జనగామ జిల్లా అధ్యక్షులు తాళ్ల సోమనారాయణ గౌడ్, రాష్ట్ర కార్యదర్శులు కమ్మగాని పరమేశ్వర్ గౌడ్, గిరగాని సమ్మయ్య గౌడ్, పాలకుర్తి మండలాధ్యక్షుడు పొడిశెట్టి వెంకన్న గౌడ్, చెరుకు రాములు గౌడ్, వల్మీడీ గ్రామ సొసైటీ అధ్యక్షులు రామాంజనేయులు గౌడ్, గౌడ నాయకులు చెరుకు ప్రభాకర్ గౌడ్, కూటిగంటి రమేష్ గౌడ్, నరేందర్ గౌడ్, పరశురాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఆర్ఎస్‌పి కాలువ తూము ఏర్పాటు చేసి చెరువు నింపాలి

- వావిలాల గ్రామ రైతులు

నవతెలంగాణ-నెల్లికుదురు

ఎస్ఆర్ఎస్‌పి కాల్వకు తూము ఏర్పాటు చేసి వావిలాల గ్రామంలోని చెరువులోకి నీరు అందించి వ్యవసాయ పంటలను కాపాడాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్‌ను కోరినట్లు వావిలాల గ్రామ రైతులు నలమాస శ్రీనివాస్ బొల్లేపల్లి సతీష్, వాంకుడోత్ బిక్ష, నలమాస అశోక్, తవిశెట్టి రాకేష్ తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్‌కు ఎస్సారెస్పీ కాలువ ద్వారా సాగునీరు అందించాలని బుధవారం కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం పక్కన ఉన్నటువంటి ఎస్సారెస్పీ కాల్వకు ఒక తూమును ఏర్పాటు చేసి అట్టే కాలు ద్వారా మా గ్రామంలోని చెరువులోకి నీరు వదిలినట్లయితే దాని ద్వారా వేసిన పంటలకు సాగునీరు అంది రైతులకు మేలు జరిగే అవకాశం ఉందన్నారు. ఎమ్మెల్యే స్పందించి సంబంధిత ఎస్సారెస్పీ అధికారులకు ఫోన్ చేసి ఈ గ్రామంలోని సమస్యను పరిష్కరించాలని తెలిపినట్లు చెప్పారు. వెంటనే సంబంధిత అధికారులు ఈ సమస్యను పరిష్కరిస్తామని చెప్పడం పట్ల ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



అనారోగ్యంతో ఎంపీటీసీ భర్త మృతి

నవతెలంగాణ-గార్ల



గార్ల-2 ఎంపిటీసి పసుపులేటి సుజాత భర్త, కాంగ్రెస్ మండల నాయకులు పసుపులేటి రామారావు(50) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. మండల కేంద్రంలోని విశ్వ శాంతి స్కూల్ బజార్‌కు చెందిన రామారావు గత కొంత కాలంగా బాధపడుతూ హైదరాబాదులోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుని ఇంటి వద్ద ఉంటూ తీవ్ర అస్వస్థతకు గురి కాగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాదుకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. రామారావు మృత దేహం పై ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి వెన్నం శ్రీకాంత్, పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఎంపీపీ బట్టు నాగరాజు, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీ, వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్, ఎంపిటీసిలు మాళోత్ వెంకట్ లాల్, ధనియాకుల రాజకుమారి, మన్నెపల్లి సుగుణాదేవి,అశోత్ ఫరేంగన్, మంజుల, కాంగ్రెస్, సిపిఎం, బీఆర్ఎస్, టిడిపి జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, మండలాధ్యక్షుడు ధనియాకుల రామారావు, జాటోత్ రమేష్, బి.సురేష్, కందునూరి శ్రీనివాస్, గంగావత్ లక్ష్మణ్ నాయక్, కృష్ణ రెడ్డి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.



సీఐడీ ఎస్పీ నాగరాజు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నెల్లికుదురు

హైదరాబాదులోని సీఐడీ ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న దుంగ్రూత్ నాగరాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు తొర్రూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జిలకర యాలాద్రి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన జన్మదిన వేడుకలు పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో అనేక మందితో కలిసి జన్మదిన వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు తూళ్ళ వెంకన్న, పిహెచ్‌సి డాక్టర్ వంశీకృష్ణ, వైద్య సిబ్బంది శారద ప్రజలు పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద విధానాలను ప్రతిఘటిద్దాం

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షబానా

నవతెలంగాణ-జనగామ

మహిళల హక్కులను హరించి వేసే బిజెపి మతోన్మాద విధానాలను ప్రతిఘటించాలని మహిళల స్వేచ్ఛ సమానత్వం రక్షణ కోసం ఉద్యమించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షబానా అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐద్వా కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సమావేశం ఐద్వా పట్టణాధ్యక్షురాలు కొండ వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షబానా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నదని, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం మతోన్మాద విధానాలను వేగవంతం చేసిందన్నారు. శ్రమను శ్రమ చేసే మహిళలను గౌరవించడం లేదని, పోరాడి సాధించుకున్న శ్రామిక మహిళల చట్టాలను రద్దు చేసి పారిశ్రామికవేత్తల లాభాల కోసం 4 లేబర్ కోడ్లను తెచ్చిందనీ విమర్శించారు. దేశవ్యాప్తంగా ప్రధాన సమస్యలను పరిష్కరించడంలో బిజెపి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. శ్రామిక మహిళలు వేతనాలు, సర్వీసు కండీషన్లు, గౌరవం, పదోన్నతుల విషయంలో తీవ్రవివక్షకు, అవమానాలకు గురౌవుతున్నారన్నారు. మహిళా సాధికారత గురించి గొప్పలు చెబుతున్న పాలకులు పురుషాధిపత్యానికే మొగ్గు చూపుతు, మహిళల హక్కులను హరించే వారినే మతోన్మాద బిజెపి నిసిగ్గుగా బలపరుస్తున్నదన్నారు. మహిళలు సంఘటితమై ప్రతిఘటించడం తప్ప మరొక పరిష్కారం లేదన్నారు. మహిళా వ్యతిరేక విధానాలను సాధించుకునేందుకు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. అనంతరం ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి ఆహల్య అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు సిహెచ్ శ్రీలత, ఎండి గౌసియా, చంద్రకళ, కమల, గుంటుపల్లి సబిత, సిరిగిరి స్వరూప, తబుస్సిమ్, యాగంటి సుమలత, అండాలు, మల్లమ్మ పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని నెహ్రూ సెంటర్ పత్తిపాక మెయిన్ రోడ్డులో జరుగుతున్న రోడ్డు నిర్మాణ నాణ్యతాయుతంగా త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ అధికారులను ఆదేశించారు.బుధవారం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డితో కలిసిరోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనులు ఆలస్యం కావడం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, డ్రైనేజీ మురికి నీరు రోడ్డుపైకి రావడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది జరుగుతుందన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన గోడలు రోడ్ల నిర్మాణాలు పూర్తిగా అసౌకర్యంగా కనిపిస్తున్నాయన్నారు. పనులను పరిశీలించి ఇంజనీర్ అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ ఉపేందర్, వార్డు కౌన్సిలర్ బోనగిరి గోపిరత్నం, గంగాధర్, మున్సిపల్ సిబ్బంది, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు పటిష్టమైన ప్రణాళిక

- పాల్వాయి రామ్మోహన్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

పట్టణంలో వేసవిలో తాగునీటి సమస్యతలెత్తకుండా ఉండేందుకు పటిష్టమైన ప్రణాళిక రూపొందించినట్లు చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం మహబూబాబాద్ శివారు తాగునీటి ఫిల్టర్‌బెడ్లను తనిఖీ చేసి అధికారులకు తగిన సూచనలు చేశారు. వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అన్ని కాలనీల్లో తాగునీటి సమస్య నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మిషన్ భగీరథ పైపుల ద్వారా మురికి నీరు సరఫరా కాకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు బోరింగులు, కులాయిలు, మోటర్లు, పైపులు మరమ్మత్తు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ నోముల రవీందర్ యాదవ్, డీఈ ఉపేందర్, ఏఈ సురేష్, నీటి సరఫరా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి : కొత్తపల్లి రవి



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ మున్సిపాలిటీలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న కార్మికులకు ఇవ్వాల్సిన వేతన బకాయిలను వెంటనే విడుదలని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. బుధవారం తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్‌కు కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 12 నెలల వేతన బకాయిలు 93 మంది కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీఎఫ్ జమ కావటం లేదని, ఈఎస్ఐ కార్డు లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి నెల 5న కార్మికులకు వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. సమస్యలు పరిష్కరిస్తామని కమిషనర్ శాంతికుమార్ హామీ ఇచినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు ప్రసాద్, కోశాధికారి అరవపల్లి వెంకన్న, యాకయ్య, నవీన్, బిక్షపతి, వెంకన్న, మహేష్, రామస్వామి, చంద్రయ్య, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



మహిళలు హక్కుల కోసం ప్రశ్నించాలి

- ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు

నవతెలంగాణ-మరిపెడ

మహిళలకు కల్పించిన హక్కుల కోసం ప్రశ్నించాలని ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు అన్నారు.బుధవారం మరిపెడ ఎంపీడీవో కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీ తేజావత్ శారద రవీందర్ నాయక్, ఎంపీడీవో జి. రేవతి, ఐసిడిఎస్ సిడిపిఓ శిరీష పాల్గొన్నారు.అనంతరంఅరుణ మాట్లాడుతూ మహిళా హక్కుల కోసం ఎన్నో చట్టాలు ఉన్నప్పటికీ వాటిని మహిళలు వినియోగించుకోవడంలేదన్నారు. ఇప్పటికీ ఏదో ఒకచోట ప్రతిరోజు మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు, జరుగుతున్న వాటిని నివారించాలంటే అన్యాయం జరిగిన చోట ప్రతి ఒక్కరు ఎదిరించి మాట్లాడాలన్నారు. మహిళలకు ఈరోజు స్వేచ్ఛగా తిరుగుతున్నామంటే భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన కొన్ని చట్టాలు మహిళలకు రక్షణగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు విజయలక్ష్మి, రాజ్యలక్ష్మి, శ్రీదేవి, రాణి, విజయ, కవిత, శ్రీలత, సుధా, అంగన్వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

మంత్రిని సన్మానించిన అంగన్వాడీ టీచర్లు



నవతెలంగాణ-మరిపెడ

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మరిపెడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు ఘనంగా సన్మానించారు. మంగళవారం రాత్రి ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన బహిరంగ సభలో మంత్రిని అంగన్వాడి టీచర్లుమర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి అంగన్వాడీ టీచర్లు, రమాదేవి, రాములమ్మ, సంపూర్ణ, నీలాబాయి, జ్యోతి, స్వర్ణ, పుష్ప, అనిత, శైలజ అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : హెచ్ఎం రజిత



నవతెలంగాణ-గూడూరు

మహిళా చట్టాలపై ప్రతి మహిళకు అవగాహన కలిగి ఉండాలని మునుగోడు జెడ్పీపీఎస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు రజిత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పొనుగోడు గ్రామంలోని పలు అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో ర్యాలీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ ప్రతి మహిళ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ విజయ కుమారి, పొనుగోడు భద్రతండ, టేకుల తండా, భూక్య దస్రు తండా అంగన్వాడీ టీచర్లు మంజుల, చంద్రమణి, నాగమణి ప్రమీల పాల్గొన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీపీఎస్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుజాత, కోఆర్డినేటర్ చైతన్య, అంగన్వాడీ టీచర్లు మంగమ్మ అనిత, రామక్క ఉమా, ఈశ్వరి, సువర్ణ పాల్గొన్నారు.

వానరునికి అంత్యక్రియలు



నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిసర ప్రాంతాల్లో కరెంటు స్తంభంపై కోతి (వానరుడు) ఎక్కడంతో విద్యుత్ షాక్‌తో మృతి చెందగా గమనించిన స్థానికుడు బలుసుకురి సంపత్ ఆవానరునికి అంతక్రియలు చేసి మానవత్వం చాటుకున్నాడు. ఆ యువకుడు కోతి (వానరుడు)కి అంత్యక్రియలు చేయడంతో స్థానిక ప్రజలందరూ హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు అండగా సమ్మి గౌడ్ ఫౌండేషన్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలోని పదవ తరగతి విద్యార్థులకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి కిట్‌లను ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ బుధవారం అందజేశారు. అనంతరం సమ్మిగౌడ్ మాట్లాడుతూ ఇష్టపడి చదివి జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు నరేటి కొమురయ్య మాట్లాడుతూ సమ్మి గౌడ్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేయడం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ నాయకులు రాచర్ల రాములు, హెచ్ఎం కోట కనకయ్య అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు దామర కొండ ప్రవీణ్ కుమార్, పద్మశాలి సంఘం మండలాధ్యక్షులు సామల నరసయ్య, మాజీ సర్పంచ్ కందుకూరి దాసు, వల్లాల రాజేందర్,శ్రావణ్, గొడిశాల వెంకన్న, మెంచు వంశీ,శీలం యాకన్న, తీగల శ్రీను, ఉప్పలయ్య, రవి, నాగన్న, ఉమ్మయ్య, భాస్కర్ పాల్గొన్నారు.



ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ధర్నా



నవతెలంగాణ-తొర్రూరు

ఎన్నికల ముందు కాంగ్రెస్ ఎల్ఆర్ఎస్ ఉచితంగా ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి ఎల్ఆర్ఎస్‌కు ఫీజులు వసూలు చేయడం ద్వారా రాష్ట్ర ప్రజల మీద తీవ్రమైన ఆర్థిక భారం మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఎల్ఆర్ఎస్ ఫీజు రద్దు చేయాలని మాజీ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా తొర్రురు మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ ధర్నాకార్యక్రమం చేపట్టారు. ఈసందర్బంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడారు. ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేస్తామని చెప్పారని, అయితే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మాట మార్చారని ఆరోపించారు. గతంలో ఎల్ఆర్ఎస్ కోసం మా ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించిందని, కేవలం రూ. 1000తో రిజిస్టర్ చేశామని,ఆ రోజు మమ్మల్ని తప్పు పడుతూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోర్టుకు వెళ్లారని, ఇప్పటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారని, ఎవరూ ఎల్ఆర్ఎస్ కట్టొద్దని భట్టి పిలుపునిచ్చారని, ఉచితంగా భూములను రెగ్యులరైజ్ చేస్తామని ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారని, నో ఎల్ఆర్ఎస్.. నో బీఆర్ఎస్ అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారని ఎర్రబెల్లి దయాకర్ రావు గుర్తు చేశారు. పేదల నుండి సొమ్ము దోచుకుంటున్నారని సీతక్క ఆనాడు అన్నారని, ఇప్పుడు ఎల్ఆర్ఎస్ ఫీజుల వసూళ్లపై భట్టి, ఉత్తమ్, సీతక్క సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎల్ఆర్ఎస్‌ను వెంటనే విరమించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనగామ : ఎల్ఆర్ఎస్‌కు ఫీజులు వసూలు చేయడం ద్వారా రాష్ట్ర ప్రజల మీద తీవ్రమైన ఆర్థిక భారం మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఎల్ఆర్ఎస్ ఫీజు రద్దు చేయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం జనగామ జిల్లా కేంద్రంలోని చౌరస్తా వద్ద బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా పల్లా మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేస్తామని చెప్పారని, అయితే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆపార్టీనేతలు మాట మార్చారన్నారు. మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ కట్టి తీరాలని ప్రజల మెడమీద కత్తి పెట్టారని, ఎల్ఆర్ఎస్ ప్రభుత్వ ఖజానా నింపడానికే అన్నట్లుగా ఉందని విమర్శించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఎల్ఆర్ఎస్‌ను విరమించుకోవాలని, కాంగ్రెస్ చెప్పినట్లు ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలని డిమాండ్ చేశారు.

పాలకుర్తి నియోజకవర్గంలో ఆట మొదలైంది

- ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

ఎంపీ ఎన్నికలకు ముందుగానే పాలకుర్తి నియోజకవర్గంలో ఆట మొదలైందని, నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం తొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ తొర్రురు మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ రేవతి, 16వ వార్డు నాయకులు బిజ్జాల అనిల్ కుమార్, మరి కొంతమంది బీఆర్ఎస్‌కి రాజీనామా చేసి స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నియోజకవర్గంలో ఎర్రబెల్లి ప్రధాన అనుచరులు ఒక్కొక్కరుగా పార్టీని వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారని, త్వరలోనే నియోజకవర్గంలో టిఆర్ఎస్ ఖాళీ అవుతుందని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ బలపడుతుందన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. కాంగ్రెస్‌లోకి ఎవరు చేరిన ఎవరి స్థానం వారికే ఉంటుందని, కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని అందరికీ అండగా మేముంటామన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పతనం కావడం ఖాయమన్నారు. కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ పోటీ కాదని, కేవలం బిజెపి పార్టీనే కాంగ్రెస్ పార్టీకి పోటీ ఉంటుందన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో 50 వేల మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణాధ్యక్షుడు సోమ రాజశేఖర్, కౌన్సిలర్ భూసాని రాము, నాయకులు విజయపాల్ రెడ్డి,పెదగాని సోమయ్య, ప్రసాద్ రెడ్డి, అచ్చిరెడ్డి, హనుమాండ్ల నరేందర్ రెడ్డి, బిక్షం గౌడ్, శ్రావణ్ కుమార్, వరప్రసాద్ కిషన్ యాదవ్, రాజేష్ యాదవ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-బయ్యారం

మండల రైతు వారిగా సంబంధించిన నీటి వనరుల గురించి సొసైటీ అధ్యక్షులు మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ప్రజా ప్రతినిధులు, రైతులు కలిసి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలసి వినతి పత్రం అందజేశారు. వెంటనే నీటిపారుదల శాఖకు సంబంధించిన అధికారులను ఈఈ,డీఈని పిలిపించి మండలంలో ఉన్నటువంటి సమస్యలన్నిటిని వారికి తెలియజేశారు. బయ్యారం పెద్దచెరువు పూడిక తీపియడం, అలుగు మూడు ఫీట్లు ఎత్తు పెంచడంతో పాటు బయ్యారం పెద్ద చెరువు కాలువలు సీసీతో నిర్మించడం,బయ్యారం పెద్దచెరువు నుండి కారు కొండ చెరువులోకి కాలువల ద్వారా నీరు అందించి తిరిగి వంకమడుగు గండికి నీరు అందేవిధంగాఅక్కడ నుండి తులారం కట్టులోకి నీరు చేరే విధంగా చూడాలని కోరారు. తులారం ప్రాజెక్టు కింద ఉన్న కాలువాలని మరమ్మతులు చేయాలని తెలిపారు. పాకాల ఏరు నుండి దొమ్మరదాని చెరువుకి లిఫ్టింగ్ ద్వారా నీరు ఇవ్వాలని కోరారు. రెడ్యాల దగ్గర ఉన్న ఆనకట్ట నుండి కంబాలపల్లి చెరువుకు అక్కడ నుండి ఉప్పలపాడు చెరువులోకి నీరు అందించాలి, మండలంలో అవసరమైన ప్రతి చోట చెక్ డ్యాములు నిర్మించాలని కోరారు. పోడు పట్టాలు వచ్చిన రైతు వ్యవసాయ భూముల్లోకి కరెంట్ లైన్లు సాంక్షన్ చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజనేతర రైతులకు కూడా రైతు బంధు రైతు బీమా వచ్చే విధంగా చూడాలని కోరారు. ఈ సమస్యలు విన్న ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఆదేశించి, అదే విధంగా జిల్లాకు సంబంధించిన మంత్రులతో కలిసి 11న సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని రైతులకి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మీ, మాజీ మండలాధ్యక్షులు వైస్ ఎంపీపీ వేల్పుల శ్రీనివాస్, ఎంపీటీసీ బానోత్ మోహన్ జి, మండల ప్రధాన కార్యదర్శి ఎంపీటీసీ గట్ల గణేష్ లక్ష్మి, సొసైటీ డైరెక్టర్ ఎంపీటీసీ తిరుమల ప్రభాకర్ రెడ్డి, శైలజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రంస్టేషన్‌లో స్వయం పరిపాలన దినోత్సవం, విద్యార్థులే ఉపాధ్యాయులుగా బోధనచేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కీర్తి ప్రణవి, ఉపాధ్యాయులుగా చిట్టి మల్ల రిషిత, బోళ్ల వైష్ణవి, గుర్రం గౌతమి, షేక్ సానియా, ఎండి నాసియా, జెల్లంపల్లి రచన, కాటమల్ల అక్షిత, దాస్యం నివేదిత, రాపోల్ రాకేష్, తేళ్ల ప్రేమ్, వడ్డేపోయిన నవీన్, పీఈటిగా ధర్మారపు ప్రణీత్, అటెండర్‌గా బొంత శరత్, విధులు నిర్వహించారు. కృత్యాధార బోధనతో చాలా చక్కగా బోధించారు. పాల్గొన్న వారికి బహుమతి దాత మడుపు రవీందర్ ప్రమీల అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కీర్తి నాగయ్య, ఏ.జ్యోతి శ్రీ, కాంప్లెక్స్ సిఆర్‌పి బి.స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని కల్వలగ్రామంలో బొడ్రాయి వార్షికోత్సవాన్ని గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, పుణ్యాహ వచనం, మండపారాధన కార్యక్రమాల అనంతరం వేదపండితుల సమక్షంలో గ్రామ ప్రజలచే బొడ్రాయి వద్ద జలాభిషేకాలు, అలంకరణ, గ్రామ దేవతల వద్ద జలాభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం మండపం వద్ద లక్ష్మీ గణపతి పూజ, నవగ్రహ పూజ, దుర్గా వాస్తు హోమాలు నిర్వహించి, తదుపరి పూర్ణాహుతి మంత్రపుష్పం తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. సాయంత్రం ముత్యాలమ్మకు బోనాలు సమర్పించి గ్రామ ప్రజలు తమ మొక్కులు చెల్లించుకున్నారు. బొడ్రాయి వార్షికోత్సవం సందర్భంగా లింగాల పిచ్చయ్య, కొండ్రెడ్డి యాకూబ్ రెడ్డి, మాందాటి వెంకట్ రెడ్డి, గంట బాలకృష్ణారెడ్డి, పులిగిల్ల గుట్టయ్య దంపతులు పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించగా, బొడ్రాయి కమిటీ, మాజీ సర్పంచ్ గంట సంజీవరెడ్డి, పెరుమాండ్ల ఎల్లాగౌడ్ ఏర్పాట్లను సమకూర్చారు.

కేవైసీ చేసుకున్న రైతులకే పీఎం కిసాన్

- మండల వ్యవసాయాధికారి కుమార్ యాదవ్



నవతెలంగాణ-పెద్దవంగర

కేవైసీ పూర్తి చేసుకున్న రైతులకు మాత్రమే ప్రస్తుతం పీఎం కిసాన్ డబ్బులు పడుతున్నాయని మండల వ్యవసాయాధికారి కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫిబ్రవరి 1,2019 సంవత్సరానికి ముం దు పట్టాపాస్ పుస్తకం పొందిన రైతులకే డబ్బులు పడుతున్నాయని, ఆ తర్వాత 2020-21, 22, 23 సంవత్సరాల్లో పట్టాపాస్ పుస్తకాలు పొందిన రైతులకు ఇం కా డబ్బులు పడట్లేదని తెలిపారు. రైతులు పీఎం కిసాన్ కోసం కేవైసీతో పాటుగా, పీఎం కిసాన్ ఆధార్, మొబైల్ లింక్ చేసుకోవాలన్నారు. సందేహాల నివృత్తి కోసం వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.

వైభవంగా ముత్యాలమ్మ బోనాల పండుగ



నవతెలంగాణ-ఇనుగుర్తి

మండలంలోని చిన్ననాగారంలో ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ భక్తి శ్రద్ధలతో బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆనవాయితీగా గాయత్రి గ్రూప్ ఆఫ్ కంపెనీ వారి తరపునుండి వద్దిరాజు దేవేందర్ ముగ్గురు తల్లులకు పట్టు వస్త్రములు సమర్పించారు. ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఉమా దంపతులు హాజరయ్యారు.వారికి దేవాలయం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం ముత్యాలమ్మ తల్లిఅని ఆతల్లిచల్లని దీ వెనలు గ్రామంపై నియోజకవర్గంపై రాష్ట్రంపై ఉండాలని వేడుకున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

యాదవ సంఘం మండలాధ్యక్షులుగా మహేష్



నవతెలంగాణ-గార్ల

యాదవ సంఘం మండలాధ్యక్షుడుగా చెవుల మహేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్ తెలిపారు. స్థానిక వర్తక సంఘం భవనంలో బుధవారం జరిగిన సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల నూతన అధ్యక్షులుగా చెవుల మహేష్ యాదవ్, జిల్లా సహాయ కార్యదర్శిగా గోళ్ళ గణేష్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో రాజుయాదవ్ మాట్లాడుతూ యాదవ జాతి కోసం పోరాడవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని, యాదవులు ఐక్యత కోసం ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి యాదవ రాజ్యాధికారం కోసం మీ వంతు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో తెలంగాణ యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి నసర్ల బాబురావు యాదవ్, మానుకోట పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్దబోయిన రవి యాదవ్, మండల నాయకులు గజ్జి రామయ్య యాదవ్, పల్లెబోయిన లింగయ్య దొడ్డ రామయ్య, మోహన్, తోడేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలి : డీఆర్‌డీవో

నవతెలంగాణ-గూడూరు

వేసవికాలం దృష్ట్యా తాగునీటి ఎత్తడి నివారణ చర్యలు చేపట్టాలని డీఆర్‌డీవో పురుషోత్తం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి నివారణకై తీసుకోవాల్సిన చర్యల దృష్ట్యా సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని పరిస్థితిని సమీక్షించారు. ఉపాధి హామీ పనుల తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్వేత, ఎంపీడీఓ వీరస్వామి, ఎంపీఓ చంద్రమోహన్, ఈజీఎస్ ఈసీ బన్సీలాల్ వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ పని దినాలను పెంచాలి

- వ్యాకాసా జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ యాకూబ్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

వ్యవసాయ పనులకు యంత్రాలు రావడం వల్ల వ్యవసాయ కూలీలకు కూలి పనులు దొరకక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఉపాధిహామీ పని దినాలను 100 రోజుల నుండి 200 రోజులకు పెంచి కనీస వేతన చట్ట ప్రకారం ఉపాధి హామీ కూలీలకు వేతనాలు అందజేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని గుర్తూరు, కంటాయపాలెం గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల దగ్గరకు వెళ్లి యాకూబ్ పరిశీలించి సదుపాయాల గురించి కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ ఎండాకాల అలవెన్స్ కింద మార్చి, ఏప్రిల్, మే నెలలో ఉపాధి హామీ కూలీలకు వేతనాన్ని పెంచి ఇవ్వాలన్నారు. వ్యవసాయ యంత్రాలు పెరగడం వల్ల కూలీలకు ఉపాధి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టం కింద ఉపాధి హామీ కూలీలకు పని దినాలు పెంచలేని ఎడల నిరుద్యోగ భృతి ప్రభుత్వం అందజేయాలన్నారు. ఉపాధి హామీ పనులను పట్టణాల్లో కూడా వర్తింపజేయాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన భూమి లేని నిరుపేద ఉపాధి హామీ కూలీలకు 5 వేల రూపాయల పెన్షన్ అందజేయాలన్నారు. ఉపాధి హామీ పథకంలో పని దినాలు పెంచని ఎడల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించడానికి వెనుకాడబోమని హెచ్చరించారు.

మహిళా హక్కుల ఉద్యమ కెరటం పూలే

- టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు చిక్కాల సతీష్



నవతెలంగాణ-పెద్దవంగర

మహిళా హక్కుల ఉద్యమ కెరటం సావిత్రిబాయి పూలే అని, ఆమె ఆశ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనిటీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు చిక్కాల సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు సోమారపు ఐలయ్య అన్నారు. బుధవారం చిన్నవంగర ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ నెల 10న జిల్లా కేంద్రంలో జరిగే పూలే విగ్రహావిష్కరణ, మహిళా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ స్త్రీవిద్య విప్లవ కారిణి, నేటి మహిళా లోకానికి స్ఫూర్తి ప్రదాత పూలే అని కొనియాడారు. పూలే విగ్రహావిష్కరణ, మహిళా సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మండల నాయకులు సురేష్, వెంకటేశ్వర్లు, మురళి, శ్రీనివాస్, ప్రకాష్, నాగమణి, వెంకటేశం, ఉపాధ్యాయులు వెంకయ్య, అజయ్, యాకుబ్ రెడ్డి, ప్రతిభ పాల్గొన్నారు.

మహాలక్ష్మి ప్లైవుడ్ షాప్ ప్రారంభోత్సవం



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో బుధవారం మహాలక్ష్మి ప్లైవుడ్, గ్లాస్ అండ్ హార్డ్ వేర్ షాప్‌ను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కార్పెంటర్స్, మండల రాజకీయ నాయకులు, మిత్రులు పాల్గొన్నారు.

అల్పాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-పెద్దవంగర

లయన్స్ క్లబ్ పెద్దవంగర ఆధ్వర్యంలో అందిస్తున్న నిత్య అల్పాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో నిత్య అల్పాహార కార్యక్రమం నిర్వహణలో భాగంగా దాతలు ఎడవెల్లి మధుసూదన్ రెడ్డి-మంజుల అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఏదునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్ప ధానం అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి మొర్రిగాడుదుల శ్రీనివాస్ గౌడ్, ప్రతినిధులు తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, అనపురం రవి గౌడ్,సుభాష్ చంద్రబోస్ కుమార్, ఏదునూరి రేణుక పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అలవర్చుకోవాలి



నవతెలంగాణ-పెద్దవంగర

విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే ఉన్నత లక్ష్యాలను అలవర్చుకుని, లక్ష్యసాధనకు పట్టుదలతో ముందుకు సాగాలని ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని చిన్నవంగర ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కగా పాఠ్యాంశాలు బోధించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఎంఈవోగా సందీప్, ప్రధానోపాధ్యాయురాలుగా స్ఫూర్తి, ఉపాధ్యాయులుగా చందు, దీక్షిత్, యశ్వంత్, హారిక, స్రవంతి, నిఖిల్, వివేక్, రేవంత్ వ్యవహరించి ఆకట్టుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో హెచ్ఎం మాట్లాడుతూ పట్టుదల క్రమశిక్షణతో విద్యనభ్యసించి సమాజంలో గొప్ప పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకయ్య, అజయ్, యాకుబ్ రెడ్డి, ప్రతిభ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రదీప్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

పట్టణ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అనుమాండ్ల ప్రదీప్ రెడ్డిని నియమించినట్లు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రకటించారు. ఈ మేరకు బుధవారం పార్టీ కార్యాలయంలో ప్రదీప్ రెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ నియమాలకు అనుగుణంగా,పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని వెంకట్రాంపురం గ్రామపంచాయతీలోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు బానోత్ రాము నాయక్ ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి పత్రం అందజేశారు. బుధవారం ఉమ్మడి వెంకట్రాంపురం గ్రామపంచాయతీ పరిధిలోని చోక్లతండా, జగ్నాతండా, సంగ్యాతండా, వెంకట్రాంపురం, బాల్యతండా గ్రామ పంచాయతీలో నీరు, రోడ్లు తదితర సమస్యలపై మెమోరాండం ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని వారు తెలిపారు.

సీసీఎస్ టాస్క్‌ఫోర్స్ సీఐగా రవీందర్

నవతెలంగాణ-గణపురం

సీసీఎస్ టాస్క్‌ఫోర్స్ ఎస్‌హెచ్‌ఓగా సీఐ గద్ద రవీందర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. సీసీఎస్ టాస్క్ ఫోర్స్ జిల్లా పోలిస్‌స్టేషన్ గణపురం మండల కేంద్రంలో ఉండగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... జిల్లాలో ఎలాంటి అక్రమ కార్యక్రమాలు జరిగినా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మహిళల పట్ల గౌరవంగా ఉండాలని సూచించారు. చిన్న పిల్లల అక్రమ రవాణా జరిగినా, బాల్య వివాహాలు జరిగినా ఏహెచ్‌టీయూ యూనిట్‌ను సంప్రదించాలని కోరారు.



చిట్యాల సీఐగా డి మల్లేష్ బాధ్యతల స్వీకరన

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల నూతన సీఐగా డి మల్లేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన వేణు చందర్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో డి మల్లేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధి చిట్యాల, రేగొండ, టేకుమట్ల, మొగుళ్లపల్లి ఎస్సైలు నూతన సీఐని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



ములుగు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చాలి

• మంత్రి దనసరి అనసూయ సీతక్క

నవతెలంగాణ - ములుగు

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ములుగు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చాలని రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ-శిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ములుగు మండలం ఇంచర్ల గ్రామంలోని ఎఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శభరిష్, ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రాతో కలిసి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పాల్గొని మాట్లాడుతూ... శాశ్వత అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి ఉద్యోగి ప్రజల కోసం పనిచేయాలని, సమన్వయంత సమస్యలు పరిష్కరించాలన్నారు. గ్రామాలలో చిన్నచిన్న కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి, స్థానిక యువతకు మహిళలకు ఉపాధి కల్పించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. అటవీ అధికారులు అడవుల ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని



సూచించారు. నియోజకవర్గంలో పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో ఉన్న పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలలో సీసీ రోడ్ల పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు రుణాలు అందించాలని అన్నారు. ధరణి గైడెన్స్ ప్రకారం భూ సమస్యలకు పరిష్కారం చూపాలని అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల నూతన భవన నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. నూతన విద్యా సంవత్సరంలో ప్రాథమిక పాఠశాలల ఆవరణలోనే అంగన్‌వాడీ కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తూ నర్సరీ తరగతులను కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మేడారం స్తూపం ప్రాంతంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ములుగు ఏరియా ఆస్పత్రిలో వైద్య సిబ్బంది కొరత ఉందని, ప్రతిపాదనలను కూడా సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో నూతనంగా ప్రారంభం కానున్న వైద్య కళాశాలకు ప్రిన్సిపాల్ ను నియమించేలా చూస్తామని తెలిపారు. నూతన ఐటీడీఏ భవనం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ఏఎన్ఎం , జూనియర్ లెక్చరర్స్ జీతాలు త్వరలోనే చెల్లించేలా ంగా చూస్తామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ... ములుగు నియోజకవర్గ అభివద్ధి పనుల రూపకల్పన సిద్ధం చేయాలని అన్నారు. మంజూరు చేసిన పనులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. రూ.10 కోట్లు ప్రభుత్వం కేటాయిస్తున్నట్లు తెలిపారు. మేడారం ప్రాంతంలో శాశ్వత ప్రతిపాదికన అభివద్ధి పనులు జరగాలని అన్నారు. వరదల సమయంలో ధ్వంసమైన కొండాయి వంతెన కోసం శాశ్వతం పరిష్కారం దిశగా ఆలోచించి రూ.9 కోట్లతో నూతన వంతెన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో వచ్చే జాతరకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ములుగు జిల్లాను గంజాయి మత్తు పదార్థాలు లేని జిల్లాగా తీర్చిదిద్దుతామని అన్నారు. మత్తు పదార్థాలకు బానిస అయినవారి కోసం ములుగు జిల్లా కేంద్రంలో రిహాబిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ములుగు జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ, మహబూబాబాద్ అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)లెనిన్ వాత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జీ, ఏటూరునాగారం అదనపు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఆర్డీఓ సత్యపాల్‌రెడ్డి, డీఆర్‌డీఓ శ్రీనివాస్ కుమార్, ములుగు భూపాలపల్లి మహబూబాబాద్ జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

మహిళల్లో సాధికారత పెరగాలి

జెడ్పీ కో ఆప్షన్ వలియాబి



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

మహిళలు ఆర్థిక, సామాజిక, సాంస్కృతికంగా అన్ని రంగాల్లో సాధికారత సాధిస్తేనే మహిళా సాధికారత చెందుతుందని జెడ్పీ కోఆప్షన్ వలియాబి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం ప్రపంచ మహిళా దినోత్సవంలో భాగంగా 25 అంగన్‌వాడీ కేంద్రాల నుండి టీచర్లు, ఆయాలు, లబ్ధిదారులు సమావేశమయ్యారు. ఏటూరు నాగారం ఐసీడీఎస్ సూపర్వైజర్ ఆఫీస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వలియాబి మాట్లాడారు. మహిళలకు కనీస అక్షరాస్యత, విద్యా, వైద్యం, పోషకాహారం అందని పరిస్థితి నెలకొందన్నారు. విద్యను పటిష్టం చేయడానికి అంగన్‌వాడీ వ్యవస్థ నుండి పీజీ వరకు ఉచిత విద్యను ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. బాలికల సంరక్షణ కోసం అనేక చట్టాలను రూపొందించాయన్నారు. చివరికి ఆడపిల్ల పెళ్లికి ప్రభుత్వాలు ఆర్థిక సాయం అందిస్తున్నాయన్నారు. మహిళా సాధికారతతోనే ప్రభుత్వాలు కుటుంబాలను అంచనా వేస్తూ బడ్జెట్ ప్రవేశపెడుతున్నాయన్నారు. మహిళలు చట్టసభల్లో రాణించాలన్నారు. మహిళలకు ఎలాంటి సమస్య వచ్చినా చిరునవ్వుతో ఎదుర్కొని ముందుకు సాగాలన్నారు. విద్యాభ్యాసం అందరికీ సమానంగా అందిస్తే భవిష్యత్తులో స్త్రీలు కూడా పురుషులకు దీటుగా విజయం సాధిస్తారన్నారు. నేటికీ మహిళలపై అత్యాచారాలు, హత్యలు వరకట్నం వేధింపులు, యాసిడ్ దాడులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు వాటిని ఎదిరించి నిలబడినప్పుడే వారు నిజమైన స్వతంత్రులు అవుతారని తెలిపారు. ఈ సమావేశంలో అంగన్వాడీ టీచర్లు సరోజ, లలిత, కుమారి, వసంత, భవాని, రాజేశ్వరి, అన్నపూర్ణ, విజయనిర్మల, కష్ణకుమారి, పద్మ, తరంగిణి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

రైతు నేస్తం కార్యక్రమంపై అవగాహన కల్పించాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-రేగొండ

ఆధునిక వ్యవసాయం, వ్యవసాయ విస్తరణ, కార్యకలాపాలను బలోపేతం చేస్తూ రైతులకు నూతన సాంకేతిక వ్యవసాయంపై అవగాహన కల్పించడానికి, వ్యవసాయ ఉత్పత్తులను పెంచి రైతుకు లాభం చేకూర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం రైతు నేస్తం కార్యక్రమాన్ని చేపట్టిందని, దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో అంబేద్కర్ సచివాలయం నుండి రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, రైతులతో పాల్గొని మాట్లాడారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేపట్టి లాభాలను ఆర్జించేందుకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. రైతుల వ్యవసాయ అవసరాలు, ఎరువులు, విత్తనాల గురించి రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతు వేదికలలో ప్రతి మంగళవారం, శుక్రవారం జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి నేరుగా శాస్త్రవేత్తలు రైతులతో ముఖాముఖి నిర్వహిస్తారని అన్నారు. వ్యవసాయ రంగంలో నూతన వరవడిని తీసుకొచ్చేందుకు రైతు నేస్తం కార్యక్రమం రైతులకు ఉపయోగపడుతుందన్నారు. వ్యవసాయ శాఖ అధికారి విజయభాస్కర్, మండల ప్రత్యేక అధికారి శామ్యూల్, తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీపీ పున్నం లక్ష్మి, మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



మహిళా దినోత్సవం కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఈ నెల 8న అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్కా భాస్కర్‌రావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కరపత్రం ఆవిష్కరించారు. నేడు మధ్యాహ్నం 12 గంటలకు చిట్యాల టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌లో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే మహిళా సదస్సులో ఎక్కువ మంది మహిళా ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పి రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ తిరుపతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక ఎదుగుదలకు కుట్టు మిషన్లు

జెడ్పీటీసీ గండ్ర పద్మ సత్యనారాయణరావు

నవతెలంగాణ-గణపురం

మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకే కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నట్లు జెడ్పీటీసీ గండ్ర పద్మ సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండలంలోని సీతారాంపురం అప్పయ్యపల్లి కొండాపురం, ధర్మరావుపేట గ్రామంలో మహిళా సంఘాల ద్వారా వచ్చిన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలు కుట్టు మిషన్ల ద్వారా ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ప్రతి మహిళ లక్షాధికారి కావాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రతి ఒక్కరూ పాటించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, కో-ఆప్షన్ సభ్యుడు చోటే మియా, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, మాజీ సర్పంచులు మామిడి రవి, నాయకులు మార్నేని ఉపేందర్ రావ్, శ్రీనివాసరావు, మామిడి సర్వేశం, ప్రభాకర్‌రెడ్డి, దోమల రాజయ్య, మాజీ జెడ్పీటీసీ ముత్యాల రాజయ్య, పీట్ల రంజిత్, గుండు నాగరాజు పాల్గొన్నారు.

పిల్లలకు తల్లిపాలే ఆరోగ్యం

సూపర్వైజర్ జయప్రద

నవతెలంగాణ-చిట్యాల



ఆరు నెలల వరకు పిల్లలకు తల్లిపాలు ఇవ్వడం ఆరోగ్యకరమని అంగన్‌వాడీ సూపర్వైజర్ జయప్రద అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్-2-3లో అంగన్‌వాడీ టీచర్లు భాగ్యమ్మ అరుణ, పిల్లల తల్లులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ జయప్రద పాల్గొని మాట్లాడుతూ.. పిల్లలు లోపపోషణకు గురికాకుండా ఆరు నెలల వరకు తల్లిపాలే పట్టాలన్నారు. ప్రతిరోజు గర్భిణులు, బాలింతలు కేంద్రానికి వచ్చి భోజనం చేయాలని సూచించారు.

జాతర పనులు పూర్తి చేయాలి : ఎమ్మెల్యే జీఎస్సార్

• ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-రేగొండ

కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి జాతర పనులను త్వరగా పూర్తిచేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే హాజరు కాగా పూజారులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. కొడవటంచ నుండి చల్లగరికు వెళ్లే దారిలో గుంతలను పూడ్చి ఇరుపక్కల పెరిగిన పిచ్చి మొక్కలను తీసేయాలని అన్నారు. కొడవటంచ నుండి బాగిర్తి పేటకు వెళ్లే దారిలో గుంతలను పూడ్చాలని అన్నారు. లింగాల క్రాస్ నుండి జడలుపేట వరకు బీటీ రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని ఆర్అండ్‌బి అధికారులకు సూచించారు. జాతరలో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులను చేపట్టాలని, దుమ్ము లేవకుండా వాటర్ క్యూరింగ్ చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతర విజయవంతం చేసేందుకు కషి చేయాలన్నారు. అనంతరం నూతనంగా ఏర్పడిన బ్రహ్మోత్సవాల అభివద్ధి కమిటీకి అభినందనలు తెలిపారు. చైర్మన్‌తో సహ ధర్మకర్తలందరూ కష్టపడి పని చేయాలని, అనంతరం బ్రహ్మోత్సవాల గోడపత్రికను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఎస్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్‌రావు, ఆర్డీవో మంగీలాల్, ఎంపీపీ పున్నం లక్ష్మి, ఆలయ చైర్మన్ ముల్కనూరి బిక్షపతి, ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాస్, అధికారులు, ధర్మకర్తలు, నాయకులు, పాల్గొన్నారు.

చారిత్రక కట్టడాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

గణపురం : చారిత్రక కట్టడాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఇందులో భాగంగా గణ పురం కోటగుళ్ళు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తా మని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. కోటగుళ్ళలో నిర్వహించనున్న శివ కళ్యాణం మహోత్సవ ఆహ్వాన పత్రికను పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... జిల్లాలోనే ఏకైక కాకతీయుల కట్టడమైన కోటగుళ్ళకు నిధులు కేటాయించేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఆలయాన్ని అన్ని విధాల అభివద్ధి చేస్తామన్నారు. శివ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాజర్ల అశోక్ గౌడ్, అప్పం కిషన్, లింగంపల్లి వేణురావు, ఆలయ అర్చకులు నరేష్, పరిరక్షణ కమిటీ సభ్యులు నాగపురి శ్రీనివాస్ గౌడ్, పావుశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



తునికాకు టెండర్లు పూర్తి చేయాలి : ఆదీవాసీ గిరిజన సంఘం

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

తునికాకు యూనిట్లకు గుత్తేదారులను పిలిచి వెంటనే టెండర్లు పూర్తి చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా అటవీశాఖ కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెండింగ్ తునికాకు బోనస్ చెల్లించాలన్నారు. కొమ్మగొట్టే పనిని పూర్తి చేయాలని కోరారు. తమ సంఘం పోరాట ఫలితంగా 2016 నుండి ఇప్పటివరకు పెండింగ్ తునకాకు బోనస్ రూ.200 కోట్లు విడుదల చేశారని అన్నారు. మిగిలిన



రూ.400 కోట్లు లబ్ధిదారుల అకౌంట్‌లోగానీ, నేరుగా గానీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తునికాకు లబ్ధిదారుల లిస్టు సీసీఎఫ్ కు పంపించడంలో ఏమైనా లోపం ఉంటే సవరించి పంపించాలన్నారు. వెంటనే ప్రూనింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో మొత్తం 29 యూనిట్లకు మూడు యూనిట్లు(నీలంపల్లి,శింగపల్లి,పంకెన) మాత్రమే టెండర్లు పూర్తి చేశారని అన్నారు. మిగతా 26 యూనిట్లకు టెండర్లు పూర్తి చేయాలన్నారు. లేదంటే ప్రభుత్వమే బాధ్యత తీసుకొని తునికాకు సేకరణ దారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోలం చిన్న రాజేందర్, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు మేకల రాజు తదితరులు ఉన్నారు.

పెండింగ్, సమ్మె కాలం నాటి వేతనాలు ఇప్పించాలి : జీపీ సిబ్బంది

నవతెలంగాణ-మల్హర్‌రావు



4 నుంచి 8నెలలుగా పెండింగ్ ఉన్న, సమ్మె కాలంలో నిలిచిపోయిన కారోబార్లు, పంచాయతీ సిబ్బంది వేతనాలు ఇప్పించాలని భూపాలపల్లి జిల్లా పంచాయతీ అధికారి నారాయణ రావుకు కారోబార్, బిల్ కలెక్టర్స్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సాదుల శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీధర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు తొలకనూరి అశోక్ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. 8 నెలలుగా జీపీ సిబ్బందికి వేతనాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 33 రోజులు సమ్మె చేసిన వేతనాలు సైతం రాలేదన్నారు. మోరంచపల్లి గ్రామం వరద ముంపునకు గురి కావడం వల్ల మానవతా దక్పథంతో కారోబార్లు, పారిశుద్ధ్య సిబ్బంది అక్కడ విస్తతంగా పారిశుద్ధ్య పనులు చేయడం జరిగిందని తెలిపారు.పంచాయతీ కార్యాలయాల్లో పనిచేసే కార్మిక సిబ్బందికి రూ.5 లక్షల ప్రమాద బీమాఅమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెదరి రాజేందర్, పూర్ణ, జిల్లెల కుమార్, సదాశివ రెడ్డి,యుగేందర్, నరేశ్ పాల్గొన్నారు.

శివరాత్రి జాగరణ ఉత్సవ కరపత్ర ఆవిష్కరణ

నవతెలంగాణ - ములుగు



మహా శివరాత్రి జాగరణ ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శివాలయంలో బుధవారం శివాలయం కమిటీ అధ్యక్షులు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ చేశారు. శివరాత్రి ఉత్సవాలను జాగరణ సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పాఠశాల విద్యార్థులతో నృత్యాలు పెండ్యాల, జయశ్రీ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన, రామకృష్ణ భజన మండలి వారితో భజన, సముద్రాల విక్రమ్ హైదరాబాద్ బృందం మిమిక్రీ, తదితర ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు సిరికొండ బలరాం, శీలమంతుల రవీంద్రాచారి, గాదం కుమార స్వామి, సూర్యదేవర విశ్వనాథ్, నేరెళ్ల శంకర్, యాద సంపత్, నవీన్, ప్రవీణ్, బాబురావు, పురహితులు వెంకటేశ్వర శర్మ, రవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గృహ జ్యోతి పథకంలో జీరో విద్యుత్ బిల్లులు

నవతెలంగాణ-గోవిందరావుపేట



గృహ జ్యోతి పథకంలో జీరో విద్యుత్ బిల్లుల ద్వారా మండల వ్యాప్తంగా ఎంతో మందికి ఉపయోగ జరుగుతుందని పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పస్రా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో జీరో విద్యుత్ బిల్లులను తీసి ప్రజలతో కలిసి సంతోషం వ్యక్తం చేశారు. ఉచిత విద్యుత్తు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకంలో ఎలాంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అర్హులందరికీ ఈ పథకం వర్తించేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇవ్వడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో ఆరు గ్యారంటీ పథకాలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లను కూడా ప్రారంభిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జ వెంకన్న, గ్రామ అధ్యక్షులు బద్దం లింగారెడ్డి, గ్రామ ఉపాధ్యక్షులు వంగ శ్రీను, యూత్ నాయకులు సప్పిడి సతీష్ రెడ్డి, గవ్వ సుధాకర్ రెడ్డి, వనుకూరి సతీష్ పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్యం అందించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - ములుగు



వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామ జ్వరపీడితులకు మెరుగైన వైద్యం అందించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. బుధవారం ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటికి వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామాన్ని సందర్శించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజేందర్ మాట్లాడుతూ గుమ్మడిదొడ్డి గ్రామ ప్రజలు వారం రోజులుగా జ్వరం, వాంతులు, తదితర వాటితో ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే ఉన్నత స్థాయిలో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిపి తగిన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు ఏ ఒక్క జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారి గ్రామాన్ని సందర్శించక పోవడం సరైంది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొర్ర రాజు, తోకల రవి, వేల్పుల మహేష్, బోడ నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తారు

సీడీపీఓ జి మల్లీశ్వరి



నవతెలంగాణ-గోవిందరావుపేట

చదువు ఉంటేనే మహిళలు అన్ని రంగాల్లో అద్భుతంగా రాణిస్తారని సీడీపీఓ జి మల్లేశ్వరి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాడ్వాయి ప్రాజెక్ట్ సీడీపీఓ మల్లీశ్వరి హాజరై మాట్లాడారు. నేటి తల్లిదండ్రులు ఆడ మగ అనే తేడా లేకుండా ఇద్దరిని సమ దృష్టితో చదివించాలని సూచించారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. సెక్టార్ సూపర్వైజర్ టి అనంతలక్ష్మి, సఖి కేసు వర్కర్ సాధన, ఎంపీపీఎస్ హెచ్‌ఎం రఘురాం, హై స్కూల్ హెచ్ఎం ఎన్ అన్నా మేరీ, అంగన్‌వాడీ టీచర్స్ ఎం విజయలక్ష్మి పి రాణి, పి విజయలక్ష్మి, జి కరుణ, ఆయాలు, ఆశా కార్యకర్తలు, బాలింతలు, గర్భిణులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవంపై అవగాహన

నవతెలంగాణ-వాజేడు

మహిళా దినోత్సవంపై ఐసిడిఎస్ వెంకటాపురం ప్రాజెక్టు ఆధ్వర్యంలో మురుమూరు అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ పుష్పలత మాట్లాడుతూ. మహిళలు అన్ని రంగాల్లో ముం దడుగు వేయాలని అన్నారు. ప్రభుత్వం కల్పించే అన్ని అవకాశాలను సద్వినియోగం చేయి చేసుకోవాలని సూచించారు. సూపర్వైజర్లు రమా దేవి, అంగన్‌వాడీ టీచర్, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.



మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ-టేకుమట్ల

నవాబ్ పేట నుండి సుబ్బక్కపల్లి, సోమనపల్లి, అంకుషాపూర్ గ్రామాల నుండి టేకుమట్లకు వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సీపీఐఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గత పాలకులు రోడ్డును నాణ్యతతో నిర్మించలేదని దీంతో గుంతల మయమై వా హనాదారులు కాలినడకన వెళ్లే వారు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది అన్నారు. ఎమ్మెల్యే స్పందించి నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
వరంగల్
గురువారం | మార్చి 07, 2024 | www.navatelangana.com

బల్దియాలో రెవెన్యూ (పన్నుల) సమస్యల పరిష్కార మేళా

పన్నుల సంబంధ సమస్యలపై 16 దరఖాస్తుల స్వీకరణ..

నవతెలంగాణ-వరంగల్



బుధవారం బల్దియాలో నిర్వహించిన పన్నుల (రెవెన్యూ) సమస్యల పరిష్కార మేళాలో కాశీబుగ్గ సర్కిల్ పరిధికి సంబందించి 06, ఖాజీపేట సర్కిల్ పరిధినకు సంబందించిన 10 దరఖాస్తులు మొత్తం 16 దరఖాస్తులు స్వీకరించినట్లు అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్ తెలిపారు. ప్రతి బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో పన్నుల(టాక్స్) మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతన ఇంటి నిర్మాణం యొక్క ఇంటి పన్ను, ఇంటి పన్ను సవరణ, ఇంటి యజమాని పేరు సవరణ, ఇంటి నెంబర్ సవరణ, ఖాళీ స్థలానికి పన్ను విధింపు,ఖాళీ స్థలం పన్ను నుండి ఇంటి పన్ను మార్పు తదితర సమస్యల పై దరఖాస్తు సమర్పిస్తే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా అదనపు కమీషనర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ అనిల్, సీనియర్ అసిస్టెంట్ ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-వరంగల్ డెస్క్



వరంగల్ జిల్లాలోని రాయపర్తి మండల కేంద్ర శివారులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురు కుల బాలికల ఆశ్రమ పాఠశాల/కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణను బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రం నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు తాగునీరు, తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆమెతో పాటు స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్, ఆర్ఐ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు తాడు గుంజుడు పోటీలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని శ్రీ పర్వతాల శివాలయం గుడి ఆవరణలో (నేడు) 7న బరువు లాగడం పోటీలు నిర్వహించబడుతుందని ఆలయ నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. మొదటి బహుమతి రూ.4వేలు, రెండో బహుమతి రూ.3వేలు, మూడో బహుమతి రూ.2వేలు, నాలుగో బహుమతి వెయ్యి రూపాయలు నగదు రూపంలో అందజేయనున్నట్టు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే టీంలో తప్పనిసరిగా ఒకే గ్రామం నుంచి పదిమంది మహిళలు, 10మంది పురుషులు మొత్తం 20మంది సభ్యులు ఉండాలని ఆసక్తి కలిగిన వారు మీ యొక్క టీమ్ ఆధార్ కార్డు జిరాక్స్‌లు, ఎంట్రీ ఫీజు రూ.1000 తీసుకుని రాగలరని తెలిపారు.

గీసుగొండ ఎస్సైగా షేక్ జానీపాషా

నవతెలంగాణ-గీసుగొండ



గీసుకొండ ఎస్సైగా షేక్ జానీపాషా బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన నెక్కొండ నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చి ఎస్‌హెచ్‌వో బాబులాల్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. గీసుగొండలో ఎస్సైగా పని చేసిన శ్వేత తరిగొప్పులకు బదిలీపై వెళ్లారు.

మామునూరు ఏసీపీగా బి తిరుపతి

నవతెలంగాణ-వరంగల్



మామూనూర్ డివిజన్ నూతన ఏసీపీగా బి తిరుపతి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝాను మార్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలను అందజేశారు.



మాజీ సర్పంచ్ రమేష్‌కు పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఇస్లావత్‌తండాలో మాజీ సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నానమ్మ బుధవారం మరణించగా జిల్లా కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ సర్వర్ ఆమె మతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం రమేష్‌నాయక్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట సుందర్ నాయక్, వాల్యానాయక్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కులాంతర వివాహం చేసుకున్న ప్రేమ జంట

నవతెలంగాణ-గీసుగొండ

కులాంతర వివాహం చేసుకొని సమాజానికి ఆదర్శంగా నిలిచింది ఓ ప్రేమ జంట. గీసుగొండ మండలం మనుగొండ గ్రామానికి ఎస్సీ మాదిగ కులానికి చెందిన దబ్బెటి స్పందన (25), వరంగల్ 16వ డివిజన్ పరిధిలోనీ ధర్మారం గ్రామానికి చెందిన బిసి(కుమ్మరి)లింగాల కుమారస్వామి(26) టెక్స్‌టైల్ పార్కులోని ఉద్యోగం చేస్తున్నాడు. వీరు ఇరువురు మూడేండ్లుగా ప్రేమలో వున్నారు. కుమారస్వామి తల్లి తండ్రులు నిరాకరించడంతో కాంగ్రెస్,బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మనుగొండ శివాలయంలో వివాహం చేసుకున్నారు. నవదంపతులకు అల్లం బాలకిషోర్‌రెడ్డి కానుకను అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్,కొమ్ము శ్రీకాంత్,మాదాసి రాంబాబు,బీ అర్ యస్ యూత్ అధ్యక్షుడు సిరిసె శ్రీకాంత్,కోట ప్రమోద్,చల్లా రాజు, కాయిత అశోక్ , ఇమ్మడి పరమేష్,మహేందర్ పాల్గొన్నారు.



పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

నవతెలంగాణ-ఖానాపూర్

వరంగల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యను అభ్యర్థిస్తున్న విద్యార్థులు పరీక్షలలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ (కస్తూరిబా స్పెషల్ ఆఫీసర్) కే. ఫ్లోరెన్స్ అన్నారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు.. బోధన సిబ్బంది విద్యార్థులకు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు అందించే భోజన సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మేనక, ఉపాధ్యాయుల శిరీష, సుచరిత, మమత, శారద, అన్నపూర్ణ, నిర్మల, మమత పాల్గొన్నారు.

ప్రజాపాలన సేవ కేంద్రంలోని తనిఖీ

నవతెలంగాణ-వరంగల్ డెస్క్

వరంగల్ జిల్లా వర్ధన్నపేట ఎంపీడీఓ కార్యాలయంలోని ప్రజా పాలన సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య బుధవారం సందర్శించి సమర్పించిన ప్రజా పాలన 6 గ్యారంటీల దరకాస్తులలో తప్పుల సవరణ, స్వీకరణ తీరును ఆన్లైన్ లో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఎంపీఓ ధనలక్ష్మి, జెడ్పీటీసీ భిక్షపతి, ఎంపీపీ అప్పారావు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్‌తో ఉచితంగా క్రమబద్ధీకరించాలి

నవతెలంగాణ-నర్సంపేట



పట్టణ పరిధిలో కొనుగోలు చేసిన ఇండ్ల స్థలాలను ఎల్‌ఆర్‌ఎస్‌ను అమలు చేసి ఉచితంగా క్రమబద్ధీకరించాలని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకట నారాయణ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకటనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నో ఎల్‌ఆర్‌ఎస్ అని వాగ్దానం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చాకా ఇచ్చిన వాగ్దానాన్ని తుంగలో తొక్కి ఫీజు చెల్లిస్తేనే స్థలాలు క్రమబద్ధీకరిస్తామని చెప్పడం విడ్డూరంగా మారిందని విమర్శించారు. ఎన్నికలకు మందు ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్‌కు అవకాశాలు ఇవ్వగా రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల మంది ధరఖాస్తులు చేశారని తెలిపారు. నాడు కాంగ్రెస్ కోర్టులో కేసు వేసి అడ్డుకున్నారని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే మధ్య తరగతి కుటుంబాలపై ఆర్థిక భారం మోపేందుకు 2024 మార్చి 31లోపు ఎల్‌ఆర్‌ఎస్ ఫీజులు చెల్లించాలని ఒత్తిడి తీసుకరావడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే వెనక్కి తీసుకొని ఉచితంగా క్రమబద్ధీకరించాలని లేకపోతే మరింతగా ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జి డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి, బీఆర్ఎస్‌టీయు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, మున్సిపల్ కౌన్సిలర్‌లు నాగిశెట్టి పద్మ ప్రసాద్, దేవోజు తిరుమల సదానందం, గందె రజిత చంద్రమౌళి, రామసహాయం శ్రీదేవి, పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



నవతెలంగాణ-నర్సంపేట

మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకొని చైతన్యవంతంగా ఆలోచించినప్పుడే సాధికారిత సాధ్యమౌతుందని నేషనల్ కన్జ్యూమర్ రైట్స్ వైస్ చైర్మన్ కాకర్ల అనితారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంఏఆర్ ఫంక్షన్ హాల్లో స్పందన హెల్ప్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం నిర్వహించారు. సొసైటీ అధ్యక్షులు పెండెం శివానంద్ అధ్యక్షతన ఈ వేడుకల్లో ముఖ్య అతిగా అనితా రెడ్డి మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధించాలంటే చట్టాలపై అవగాహన అవసరమన్నారు. ఐక్యతగా ఉంటే మహిళా సమస్యలను పరిష్కారం అవుతాయన్నారు. స్పెషల్ ఆఫీసర్ ఫ్లోరెన్స్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా వృద్ధి సాధించాలంటే విశ్వాస బలంతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం విభిన్న రంగాల్లో సేవలందించిన మహిళలను సన్మానించారు. స్పందన సేవా సొసైటీ నిర్వాహకురాలు పెండెం రాజేశ్వరీ, కల్లెపెల్లి సుజాత, శానబోయిన రాజ్‌కుమార్, అడ్వకేట్ జ్యోతి, కూడా అసిస్టెంట్ సబ్ రిజిస్టర్ సుమలత, ప్రొఫెసర్ గద్ద వెంకటేశ్వర్లు, చిలువేరు రజనీ భారతి, చైర్మన్ గుంటి రజనీ, కౌన్సిలర్‌లు పెండెం లక్ష్మీ, దార్ల రమాదేవి, నల్ల భారతి, గుర్రెపు అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఒప్పంద పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట



ఒప్పంద పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని టీఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపెల్లి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో ఐఎంఏ హాల్‌లో ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిపై రోడ్లను ఊడ్చుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వంగపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులు, సిబ్బందిని రెగ్యూలరైజ్ చేసి పారిశుధ్య కార్మికులను ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం అన్యాయమన్నారు. యేండ్ల తరబడి చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ తమ ఆరోగ్యాలను దెబ్బతింటున్నా పారిశుధ్య పనులు చేపట్టి కార్మికులు జీవితాలను ముగుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పారిధ్య కార్మికులను రెగ్యూలరైజ్ చేసి కనీస వేతనాలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు పొట్ట పెంజర రమేష్, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి ఈదునూరి యాకయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి బాబు, రాష్ట్ర నాయకులు చిన్నపెల్లి స్వామి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇల్లందుల రాజేష్ ఖాన్నా, మైసి శోభన్ బాబు, అడ్డురు కుమారస్వామి తదితరలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో ప్రతి కార్యకర్త సైనికుడే



మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-వరంగల్ డెస్క్

బీఆర్ఎస్ పార్టీలో ప్రతి కార్యకర్త ఒక సైనికుడేనని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ విస్తతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు ఏ ఒక్క కార్యకర్త అధైర్యపడాల్సిన అవసరం లేదని, అండగా ఉండి ఆదుకుంటానని భరోసా కల్పించారు. నిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రజల బాగోగులు చూసుకోవడమే తమ అభిమతమన్నారు. మేడిగడ్డ మూడు ఫిల్లర్లను చూపి రామ పాలన చేపట్టి బీఆర్ఎస్ పార్టీపై నిందలు వేస్తున్న కాంగ్రెస్ నాయకులది కొంతకాలమే అన్నారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు గడవక ముందే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రభంజనం సష్టించడం తథ్యమన్నారు.అనంతరం కొండూరు గ్రామానికి చెందిన పోలినేని శ్యామ్‌రావు నానమ్మ, మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోతర్ల సమ్మయ్య తల్లి పోతర్ల ఉత్తరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, జిల్లా పార్టీ నాయకులు గుడిపూడి గోపాల్ రావు, బిల్లా సుధీర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఉపాధ్యక్షులు గబ్బేట బాబు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుట్టుచప్పుడు కాకుండా.. డిగ్రీ కళాశాల తరలించారు

నవతెలంగాణపాలకుర్తి



మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర డిగ్రీ గురుకుల కళాశాల పాలకుర్తి నుండి గుట్టు చప్పుడు కాకుండా తరలించారు. పాలకుర్తిలో డిగ్రీ కళాశాల లేక పోవడంతో ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేయడంతో మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర డిగ్రీ గురుకుల కళాశాలను మంజూరు చేయడంతో 2023 మే, జూన్ నెలలో మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర డిగ్రీ గురుకుల కళాశాలను మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఉన్నత పాఠశాలలో ఆరు రూములు కేటాయించగా 50 మంది విద్యార్థులు అడ్మిషన్లు తీసుకున్నారు. ఎలాంటి వసతులు లేకపోవడంతో పాటు మరుగుదొడ్లు, నీటి సౌకర్యం అందుబాటులో ఉండకపోవడం వల్ల 25మంది విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోకుండా తమ ఇళ్లకు వెళ్లిపోయారు. అప్పటి కలెక్టర్ ఆదేశాల మేరకు ఉన్నత పాఠశాలలో తాత్కాలికంగా డిగ్రీ కళాశాలను ప్రారంభించారు. ఈనెల 18 నుండి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కావడంతో డిగ్రీ బాలుర కళాశాలకు కేటాయించిన రూముల్లో పదవ తరగతి బి సెంటర్ ను ఏర్పాటు చేశారు. పరీక్షలు రాసేందుకు విద్యార్థినీ, విద్యార్థులకు ఇబ్బందులు ఏర్పడతాయని, ప్రశ్నాపత్రాలు తీసుకురావడం 144 సెక్షన్ ను దష్టిలో పెట్టుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డిగ్రీ గురుకుల కళాశాలను ఖాళీ చేయాలని స్పష్టం చేయడంతో ఆర్ సి ఓ ఆదేశాల మేరకు పాలకుర్తిలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర డిగ్రీ గురుకుల కళాశాలను మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని నాంచారి మడూరులో గల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులంలోకి బుధవారం ఎలాంటి సమాచారం లేకుండా గుట్టు చప్పుడు కాకుండా తరలించారు. పాలకుర్తి మండలంలో డిగ్రీ గురుకులం నిర్వహణకు భవనాలు అనుకూలంగా ఉన్నప్పటికీ అధికారుల అవగాహన లోపంతో డిగ్రీ గురుకుల కళాశాలను తరలించారనే విమర్శలు ఉన్నాయి. డిగ్రీ గురుకుల కళాశాల తరలింపు పై స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. తరలించిన డిగ్రీ గురుకుల కళాశాలను పాలకుర్తి మండలంలో కొనసాగించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలు రాజకీయ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. పాలకుర్తిలో ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ భవనాలను నిర్మించడంలో అప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడమే డిగ్రీ బాలుర గురుకుల కళాశాల తరలింపుకు శాపంగా మారిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



యాదవ సంఘం

కమిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-ఖానాపూర్

వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని రంగాపురం గ్రామంలో నూతన యాదవ సంఘం కమిటీ హాల్ నిర్మాణాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమురి హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సీడీఎఫ్ నిధుల నుండి మంజూరు చేసిన రూ.5లక్షల రూపాయలతో కమిటీ హాల్ నిర్మాణ పనులు చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు వెంకటప్రసాద్‌రావు, సీనియర్ నాయకులు బొబ్బ సాగర్‌రావు, ఖానాపురం మండల మైనార్టీ అధ్యక్షులు ముస్తఫా, యూత్ అధ్యక్షులు ఎలగందుల రాజు, రంగాపురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పెండ్లి కుమార్, సీనియర్ నాయకులు కందుల ఉపేందర్, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు జగ్గయ్య పాల్గొన్నారు.



మండల పరిషత్‌లో ఫిర్యాదుల స్వీకరణ

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకంలో భాగంగా ఉచిత విద్యుత్లో (జీరో బిల్లు) సమస్యలు తలెత్తితే మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ జాటోత్ రమేష్‌నాయక్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం ఏర్పాటు చేసిన ఫిర్యాదుల కేంద్రంలో అధికారుల నుండి ఫిర్యాదుల దరఖాస్తులను ఎంపీటీసీ సంఘని సూరయ్య, వైస్ ఎంపీపీ కర్పూరపు శ్రీనివాస్ శ్రీనివాస్‌తో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. లబ్ధిదారులకు ఉచిత కరెంట్ బిల్ (జీరోబిల్) రాకుంటే రేషన్ కార్డ్, కరెంట్ బిల్లు, ప్రజాపాలన రశీదుతో దరఖాస్తు అందించాలన్నారు. నెక్కొండ మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్ అయిలయ్య ఇంఛార్జి అధికారిగా ధరకాస్తులను స్వీకరిస్తారని తెలిపారు.

మార్చి 8న మహిళా ఉద్యోగులకు

సెలవు ప్రకటించాలి

ఓఎస్ జేఏసీ నాయకులు పుల్ల రమేష్

నవతెలంగాణ-వరంగల్

మార్చి 8 మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పారిశుద్ధ కార్మికులతో పాటు బల్దియా వ్యాప్తంగా అన్ని విభాగాలలో పని చేస్తున్న మహిళ ఉద్యోగులకు సెలవు ఇవ్వాలని ఓఎస్ జేఏసీ నాయకులు పుల్ల రమేష్ అన్నారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో బుధవారం సీఎం ఎచ్ఓ డాక్టర్ రాజేశ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ జేఏసీ నాయకులు పుల్ల రమేష్, జన్ను ప్రకాశ్, వెలుపుల ధర్మ రాజు, రాజారపు భాస్కర్‌లు మాట్లాడారు. జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి డివిజన్‌లో పారిశుధ్య కార్మికులు ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం, శేఖర్, పాశం రవి, ఏకు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవోని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఖానాపూర్

వరంగల్ జిల్లాలోని ఖానాపూర్ మండలానికి బదిలీపై వచ్చిన ఎంపీడీవో ఈగల భారతిని బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎంపీడీవోకి పుష్పగుచ్చం అందించి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ మండల అధ్యక్షులు ముస్తఫా,మండల యూత్ అధ్యక్షులు ఎలగందుల రాజు, మనబోతుల గడ్డ గ్రామ పార్టీ అధ్యక్షులు కామాలోద్దీన్, రాగంపేట కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్, కావటి రమేష్, తదితర కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

అవిశ్వాసంలో విశ్వాసం చూపించిన డైరెక్టర్లు

మూడోసారి కూడా చైర్మన్ పదవి చేజిక్కించుకున్నాం

నెల్లికుదురు పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ నెల్లికుదురు

ఇటీవల చైర్మన్ కాసం లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి వైస్ చైర్మన్ ఠాన్సింగ్ పై కొంతమంది అవిశ్వాస తీర్మానం ఇటీవల పెడితే విశ్వాసంతో అవిశ్వాస తీర్మానాన్ని వ్యతిరేకించి మాకు పాత పాలకవర్గమే కావాలని విశ్వాసం నా డైరెక్టర్లు విశ్వాసం చూపించారని పిఏసిఎస్ కాసం లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి వైస్ చైర్మన్ ఠాన్సింగ్‌లు తెలిపారు. బుధవారం మూడోసారి చైర్మన్ లక్ష్మీ చంద్రశేఖర్‌రెడ్డిగా వైస్ చైర్మన్ టాన్సింగ్‌గా బాధ్యతలు తీసుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లికుదుర్ పీఏసీఎస్ పరిధిలో ఉన్న రైతులను ఆదుకోవడంలో ముందున్నామని అన్నారు. అంతే కాకుండా పిఏసిఎస్ నెల్లికుదురు ను రాష్ట్రంలోనే ముందుంచే విధంగా మా డైరెక్టర్ల అందరం కలిసి కష్టపడ్డందుకే మళ్లీ మాకే ఈ అవకాశం దక్కిందని అన్నారు. ఈ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివద్ధి లక్ష్యంగా ముందుకు పోతామని తెలిపారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లుతో పాటు కొంతమంది పాల్గొన్నారు.